సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

WWW.SAKSHYAM.COM

హైదరాబాద్
గురువారం 03 జులై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 185
పేజీలు: 08 | వెల: రూ.2:00



## టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు

సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

న్యూఢిల్లీ,జులై2(సాక్ష్యం): టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ

మిగతా 2 లో..




## కొన్ని వస్తువులపై జీఎస్టీ భారం తగ్గింపు

న్యూఢిల్లీ,జులై2(సాక్ష్యం): ఈ ఏడాది ఆదాయ పన్నుల రాయితీల రూపంలో మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించిన కేంద్ర ప్రభుత్వం మరో చర్యకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి, తక్కువ ఆదాయ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వస్తు సేవల పన్ను(జీఎస్టీ) తగ్గించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 12 శాతం జీఎస్టీ స్లాబ్‌ను పూర్తిగా

మిగతా 2 లో..



## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్

# అభివృద్ధి

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని

మిగతా 2 లో..

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

- అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం
- క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే
- ప్రమాదంలో40 మంది మృతి..
- ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం
- కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



సంగారెడ్డి,జులై2(సాక్ష్యం): పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి

మిగతా 2 లో..



## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి

- డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి
- చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు
- విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి

మిగతా 2 లో..

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

మీనాక్షి, మహేశ్ కుమార్ గౌడ్‌ల రాక

మంత్రిని నిలదీసిన బాధిత కుటుంబాలు

సంగారెడ్డి,జులై2(సాక్ష్యం): సిగాచి పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి దామోదర రాజనర్సింహను బాధితులు నిలదీసారు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుధవారం ఉదయం ఘటనా స్థలికి చేరుకున్నారు. మంత్రి వెంట తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ప్రమాద స్థలిని వారు పరిశీలించారు. అయితే అధికారుల ముందు బాధితుల బంధువులు ఆందోళనకు దిగారు. మంత్రి దామోదరతో బాధితులు వాగ్వాదానికి దిగారు. మూడు రోజులైనా తమ వారి ఆచూకీ చెప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు

మిగతా 2 లో..

## ఐదేళ్ల వరకు నేనే ముఖ్యమంత్రిని

మార్చడానికి బిజెపి, జెడిఎస్‌లు కాంగ్రెస్ అధిష్టానమా

మీడియా సమావేశంలో వెల్లడించిన సిఎం సిద్ధరామయ్య

సిద్ధరామయ్యకు మద్దతు ఇవ్వడం నా విధి అన్న డికె శివకుమార్

బెంగళూరు,జులై 2(సాక్ష్యం): కర్ణాటకలో నాయకత్వ మార్పు అంశంపై కొన్ని రోజులుగా వినిపిస్తోన్న వ్యాఖ్యలకు చెక్ పడింది. ఐదేళ్లు తానే



కర్ణాటక ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సిద్ధరామయ్య స్పష్టంచేశారు. 'నేను సీఎంగా కొనసాగుతా. మీకెందుకు అలాంటి అనుమానాలు ఉన్నాయని బుధవారం

మిగతా 3 లో..

## దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో

మిగతా 3 లో..

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర

ములుగు,జులై2(సాక్ష్యం): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను



మిగతా 3 లో..

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# 6నెలల జైలుశిక్ష

ఢాకా,జులై 2(సాక్ష్యం): బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ ఛైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్తుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది.



మిగతా 2 లో..

## సంపాదకీయం

### జీఎస్టీ బాదుడుపై నోరు మెదపని చంద్రబాబు

జీఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జీఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఎ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జీఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జీఎస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనిచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గణాంకాల మేరకు రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జీఎస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జీఎస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జీఎస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జీఎస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి




మొదటిపేజీ తరువాయి..

నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు.

పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి




మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం



మొదటిపేజీ తరువాయి..

పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్ఛ్సేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. ప్రమాదంపై స్టాక్ ఎక్ఛేంజ్ కు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక సిగాచి కంపెనీపై 4 సెక్షన్ల కింద కేసు నమోదైంది. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్‌తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

## మరోమారు పాశమైలారానికి మంత్రి దామోదర

మొదటిపేజీ తరువాయి..

చేపడతామంటూ బాధితులను మంత్రి దామోదర రాజనర్సింహ సముదాయించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సిగాచి ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని.. 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారని తెలిపారు. 11 మంది మృతదేహాలను అప్పగించామన్నారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను వాళ్ళ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని అన్నారు. ప్రతిపక్షాలు దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని స్పష్టం చేశారు. కంపెనీ యజమాని అందుబాటులోకి వచ్చారని.. ఇప్పటికే కంపెనీపై కేసు నమోదు చేయించామన్నారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 11 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందని మంత్రి దామోదర వెల్లడించారు. ఈ ఘటనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సీరియస్‌గా తీసుకున్నారని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందని.. కంపెనీ నుంచి కూడా బాధితులకు నష్టపరిహారం అందజేసేలా చూస్తామని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కమిటీ వేశామని మీనాక్షి తెలియజేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు ఈ ఘటనపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. మృతదేహాలను ప్రత్యేకంగా ఫ్రీజర్లలో మార్చురీలో భద్రపరిచామన్నారు. గాయపడిన వారికి కంపెనీ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మరోవైపు



సిగాచి పరిశ్రమలో మూడోరోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారీ క్రేన్లు, జేసీబీలతో శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. అయితే తమ వారి ఆచూకీ తెలియడంలేదంటూ ఘటనా స్థలిలో బంధువుల ఆందోళనకు దిగారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢిల్లీ చేరుకున్నారు. సురక్షిత ప్రాంతంలో ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నారు. స్వదేశంలో రిజర్వేషన్ ఆందోళనలు చెలరేగడం, ఆ తర్వాత జరిగిన అల్లర్లలో 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని షేక్ హసీనాపై నేరాభియోగాలు నమోదయ్యాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను షేక్ హసీనా తోసిపుచ్చారు.



## టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం


మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

## కొన్ని వస్తువులపై జీఎస్టీ భారం తగ్గింపు

మొదటిపేజీ తరువాయి..

తొలగించం లేదా ప్రస్తుతం 12 శాతం పన్ను విధించబడుతున్న అనేక వస్తువులను దిగువన 5 శాతంలోకి తిరిగి చేర్చడం వంటి వాటి గురించి కేంద్రం ఆలోచిస్తోంది. ఈ అరేంజ్మెంట్ మధ్యతరగతి, ఆర్థికంగా బలహీన వర్గాలు ఉపయోగించే టూత్‌పేస్ట్, టూత్ పాడర్, డుగులు, కుట్టు యంత్రాలు, ప్రెషర్ కుక్కర్లు మరియు వంటగది పాత్రలు, ఎలక్ట్రిక్ ఐరన్‌లు, గీజర్‌లు, చిన్న సామర్థ్యం గల వాషింగ్ మెషీన్లు, సైకిళ్లు, రూ. 1,000 కంటే ఎక్కువ ధర కలిగిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500 నుండి రూ. 1,000 మధ్య ధర కలిగిన పాదరక్షలు, స్టేషనరీ వస్తువులు, టీకాలు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటి వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది. మార్పులు అమలు చేయబడితే ఈ వస్తువులు చాలా వరకు తక్కువ ధరలకు వస్తాయి. మరోవైపు, ప్రభుత్వం సరళీకృతమైన, సులభంగా పాటించే జీఎస్టీని కూడా పరిశీలిస్తోంది. అయితే, ఈ చర్యల వల్ల ప్రభుత్వంపై రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల వరకు భారాన్ని మోపుతుందని తెలుస్తోంది. అయితే, వినియోగం పెరిగితే జీఎస్టీ వసూల్లు పెరుగుతాయని కేంద్రం నమ్ముతోంది. మరోవైపు, కేంద్రం ఈ చర్యలకు ఒప్పకున్నా రాష్ట్రాలు ఏ విధంగా భావిస్తాయనేది చూడాలి. ఉపు కింద, రేటు మార్పులకు ఉపు కౌన్సిల్ నుండి ఆమోదం అవసరం. ఇప్పటి వరకు జీఎస్టీ కౌన్సిల్ చరిత్రలో ఒకసారి మాత్రమే ఓటింగ్ జరిగింది. ప్రతీ నిర్ణయం కూడా ఏకాభిప్రాయం ప్రకారమే తీసుకుంది. ఈ నెల చివర్లో జరిగే 56వ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వస్తుందని భావిస్తున్నారు.



# బనకచర్లపై దుష్ప్రచారాలు ఆపండి

## అసెంబ్లీలో మేం చర్చకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుసవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. . అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ఒప్పందం కుదిరిందని, ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6వ తేదీన రేవంత్ తెలంగాణకు మరణశాసనం రాశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపణలు చేశారు. సెప్టెంబర్ 23వ తేదీన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా బెజవాడ పోయి బజ్జీలు తిని బనకచర్లకు పచ్చజెండా ఊపారని విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కేంద్ర ప్రభుత్వం బనకచర్లకు అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అయితే.. ఎందుకు తమపై విమర్శలు చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ పేరు ఎత్తకుండా ఒక్కసారైనా రేవంత్‌రెడ్డి ఉండగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కాకుండా.. రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నేత మాదిరిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ఆమోదయోగ్యంగా మాట్లాడుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. ÷ఖఆర్ఎస్ హయాంలో బనకచర్లపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని మాజీ మంత్రి హరీష్‌రావు క్లారిటీ ఇచ్చారు. రేవంత్‌రెడ్డే సతీసమేతంగా ఉత్తమ్‌ను విజయవాడ పంపించారని ఆరోపించారు. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేదని.. అంతమాత్రాన ఆ పార్టీ చచ్చిన పాము అవుతుందా అని ప్రశ్నించారు. చచ్చిన పాము ముచ్చట్లు రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి చెప్పుకోవాలని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలేనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసమే రేవంత్ మాట్లాడుతున్నారని ÷ర్ అయ్యారు. బనకచర్లపై మంత్రి ఉత్తమ్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## మాజీమంత్రి, గిరిజన నేత కవాసీ లఖ్మాకు సీతక్క పరామర్శ

### రాయపూర్ జైలుకు వెళ్లి పరామర్శ

### కుట్రపూరితంగా కేసులు పెట్టారని విమర్శ

రాయపూర్,జులై 2(సాక్ష్యం): చత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలులో ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మాను మంత్రి సీతక్క పరామర్శించారు. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్ ఇతర నేతలు జైలులో లఖ్మాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపారు. అనంతరం స్థానిక మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మాజీ మంత్రి ఆరు సార్లు ఎంఎల్ఎ, ఆదివాసీల అగ్రనేత కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారన్నారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తోందని ఆరోపించారు. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఏలాంటి సాక్ష్యాధారాలు లేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారని ఆరోపించారు. బస్తర్‌లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బిజెపి ప్రభుత్వం బలవంతంగా తరిమి వేస్తోందని విమర్శించారు. ఆదివాసీల అణిచివేతలో భాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. కవాసీ లఖ్మా కుటుం బానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నా. ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# దేశానికి మోడల్‌గా తెలంగాణ

# డిజాస్టర్ మేనేజిమెంట్

మొదటిపేజీ తరువాయి..

రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్దం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాధ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి..

పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు. 2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన



తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు.

నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతరను నిర్వహిస్తుంటారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి చెందింది.

# ఐదేళ్ల వరకు నేనే ముఖ్యమంత్రిని

మొదటిపేజీ తరువాయి..

మీడియాకు వెల్లడించారు. సీఎం మార్పు గురించి విపక్ష పార్టీలు భాజపా, జేడీఎస్ చేస్తోన్న వ్యాఖ్యలను కొట్టిపారేశారు. వారేమైనా కాంగ్రెస్ అధిష్ఠానమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ.. సిఎంకు అండగా ఉండటం తప్ప నాకు మరో గత్యంతరం లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. అధిష్ఠానం ఏం చెబితే అది చేయాలని అన్నారు. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మరో రెండు, మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం పార్టీ అధిష్ఠానం శివకుమార్ గురించే మాట్లాడుతోందన్నారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో 'విప్లవాత్మక' పరిణామాలు నెలకొంటాయని కర్ణాటక మంత్రి కె.ఎన్.రాజన్న కూడా ఇటీవల పేర్కొన్నారు. దీంతో త్వరలోనే నాయకత్వ మార్పు తథ్యమని అధికార పార్టీలోనూ విస్తృత చర్చ నడిచింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారనే వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెర పైకి వస్తున్నాయి. శివకుమార్ కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తాననే బహిరంగంగానే చెబుతున్నారు. ఆ నేపథ్యమూ ఈ చర్చకు దారితీసింది. అయితే వ్యాఖ్యలను డీకే శివకుమార్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రణదీప్ సూర్జేవాలా ఇప్పటికే ఖండించిన సంగతి తెలిసిందే. 'నా తరపున ఎమ్మెల్యేలు మాట్లాడాలని కోరుకోవడం లేదు. 2028లో రాష్ట్రంలో జరిగే ఎన్నికల పైనే నేతల దృష్టి ఉండాలి. నేను తొలుత పార్టీ కార్యకర్తను. అన్నింటికంటే పార్టీనే ముఖ్యం' అని డీకే స్పష్టంచేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు లేదని సూర్జేవాలా వెల్లడించారు. ఈ ఊహాగానాల వెనక భాజపా కుట్ర ఉందని విమర్శించారు.

# హిమాచల్‌లో భారీ వర్షాలు

## ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది

## 51 మంది మృతి చెందినట్లు ప్రకటన

చండీఘడ్,జులై 2(సాక్ష్యం): హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జంగ్÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు.



వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

## జాతీయ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు సమాయత్తం

న్యూఢిల్లీ,జులై 2(సాక్ష్యం): బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మరింత వేగవంతమైంది. ఇందులో భాగంగా 7 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలకు పార్టీ అధ్యక్షులను బీజేపీ నియమించింది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మిజోరం, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌కు కొత్త అధ్యక్షులను నియమించింది. బీజేపీ సంఘటన్ పర్వ్ (ఆర్గనైజేషనల్ డ్రైవ్) రెండో దశలో భాగంగా మొత్తం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. రాబోయే రెండు రోజుల్లో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల కొత్త అధ్యక్షులను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో ఇంతవరకూ 28 రాష్ట్రాల్లో విజయవంతంగా అంతర్గత సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియకు కనీసం 19 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల ఎన్నిక తప్పనిసరి. ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా వంటి కీలక రాష్ట్రాల్లో ఇంటర్నల్ ఎలక్షన్ పూర్తికాగానే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఎపికి మాధవ్, తెలంగాణకు రామచంద్రరావుఉల ఎన్నికైన సంగతి తెలిసిందే.

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): అధికారంలో ఉన్నా లేకపోయినా, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. పేదల ఆకలి తీర్చడం, బడుగు బలహీన వర్గాల అవసరాలను తీర్చడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యమని అన్నారు.

ప్రతి బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నించామని చెప్పారు.ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 90 వినతులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో అధికంగా ధరణి బాధితుల సమస్యలే ఉన్నాయని చెప్పారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వమంతా కృషి చేస్తోందని తెలిపారు. ఓ పేదవాడు నేరుగా మంత్రిని కలిసి సమస్య వినిపించడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్న సంగతి ప్రజలు గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే, బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో హరీష్ రావు తడబడినట్లు స్పష్టంగా అర్థమవుతోందని శ్రీహరి పేర్కొన్నారు.

ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007, బ్రాంచ్ ఆఫీస్: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003, బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, మొదటి అంతస్తు, డి.నం. 5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేది & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | యనమదల గిరికుమార్ (రుణగ్రహీత) వర్ధిని గంజ (సహ-రుణగ్రహీత) LHSEC00001408891 & LHSEC00001408913 | బాచుపల్లి గ్రామం మరియు మండలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్ తెలంగాణ-500090లో సర్వే నెం 181 మరియు 183, శ్రీ సాయి నిలయం యొక్క మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. 301 ప్లాట్ నెం 102 మొత్తం | రూ. 29,51, 003.88/- జూన్ 26, 2025 | రూ. 42,93, 000/- / రూ. 4,29, 300/- | జులై 29, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 05, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 04, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2. | కేసని శ్రీనివాసరావు (రుణగ్రహీత) కేసని కవిత (సహ-రుణగ్రహీత) LHGTR00001517156 & LHGTR00001517319 | Rcc రూఫ్డ్ హౌస్ బేరింగ్ డోర్ నం. 1-139, పాత డోర్ నం. 138, R S.No. 583/2, కొక్కిలగడ్డ గ్రామం, కొక్కిలగడ్డ, రెవెన్యూ, మోపిదేవి మండలం, కృష్ణా జిల్లా పిన్‌కోడ్- 521001, ఆంధ్ర ప్రదేశ్ | రూ. 15,28, 600.00/- జూన్ 26, 2025 | రూ. 23,15, 700/- / రూ. 2,31, 570/- | జులై 29, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 05, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 04, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 3. | ముట్లూరి తిరుమల గోపి (రుణగ్రహీత) మడుగుల భాగ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత) LHGTR00001526742 & LHGTR00001526745 & LHGTR00001527131 | కాటేవరం గ్రామం, కాటేవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, తెనాలి (మండలం మరియు పశ్చిమ ఉప జిల్లా), తెనాలి ఆర్. జిల్లా), గుంటూరు ఆంధ్రప్రదేశ్-522005 RCC రూఫ్డ్ హౌస్ బేరింగ్ D.No.324/9, ఇంటి నం. 7- 94 మొత్తం. | రూ. 22,52, 319.24/- జూన్ 26, 2025 | రూ. 22,67, 100/- / రూ. 2,26, 710/- | జులై 29, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 05, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 04, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 4. | కొమ్మనబోయిన శ్రీనివాసరావు (రుణగ్రహీత) కొమ్మనబోయిన లక్ష్మి (సహ-రుణగ్రహీత) LHGTR00001487624 & LHGTR00001488513 | కర్లపాలెం గ్రామం మరియు మండలం బాపట్ల, RO బాపట్ల జిల్లా, కర్లపాలెం గుంటూరు ఆంధ్ర ప్రదేశ్- 522101 సర్వే నెం. 502/1E, RCC రూఫ్డ్ హౌస్ D.No. 7-49, మొత్తం | రూ. 22,21, 297.00/- జూన్ 26, 2025 | రూ. 23,21, 100/- / రూ. 2,32, 110/- | జులై 29, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 05, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 04, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 04, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 04, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఆగస్టు 04, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జులై 03, 2025
ప్రదేశం : మల్కాజ్‌గిరి, కృష్ణా, గుంటూరు

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
e-mail:sbi.20165@sbi.co.in

ఈ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు, SERFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన నోటీస్‌కు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీన పరచుకున్నారు. దిగువ ఋణ ఖాతాకు చెందిన ఆస్తులను "ఎలా ఉన్నది అలా" ప్రాతిపాదికన మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికపై ఆస్తిని (SERFAESI చట్టం 2002 క్రింద) ఈ వేలం పద్ధతిలో ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంక్ బకాయి రాబట్టవలెనని దిగువ సంతకం దారు ప్రతిపాదించుచున్నారు.

ఋణగ్రహీత'ల పేరు : శ్రీ వేములపల్లి శ్రీనివాస్, తండ్రి: సత్యనారాయణ మరియు శ్రీమతి వేములపల్లి నాగ లావణ్య, భర్త: శ్రీ వేములపల్లి శ్రీనివాస్, డోర్ నం. ఎఫ్-22, "ఎ" బ్లాక్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
అకౌంట్ నెంబర్లు : 38165044336, 41883189234, 38220893977

ఆస్తి విక్రయించి వసూలు చేయవలసిన సొమ్ము: ది. 15-10-2024 నాటికి రూ. 34,00,677/- (రూపాయలు. ముప్పై నాలుగు లక్షల ఆరు వందల డెబ్బై ఏడు మాత్రమే) (i) హోమ్ లోన్ మొత్తం: రూ.30,16,518/-(రూపాయలు ముప్పై లక్షల పదహారు వేల ఐదు వందల పద్దెనిమిది మాత్రమే) (ii) ఇన్‌స్టా హోమ్ టాప్అప్ లోన్ మొత్తం రూ. 2,24,803/- (రూపాయలు. రెండు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల మూడు మాత్రమే) (iii) సురక్ష మొత్తం రూ. 1,59,336/- (రూపాయలు. ఒక లక్ష యాభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఆరు మాత్రమే) మరియు ఇతర ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది : 15-10-2025.

ఆస్తి షెడ్యూలు (పత్రాల ప్రకారం)
"సిల్వర్ స్ప్రింగ్స్" యొక్క 3వ అంతస్తులో R.C.C స్లాబ్ పైకప్పుతో కూడిన ఫ్లాట్ నం. 302 లో సిద్ధంగా ఉన్న నివాస యూనిట్ (ఫ్లాట్) 49.09 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమితో నిర్మించబడింది, ఇందులో 1104.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్ పార్కింగ్ ప్రాంతం 80.00 చదరపు అడుగులతో సహా ఉంది. శ్రీమతి వేములపల్లి నాగ లావణ్య, W/o వేములపల్లి శ్రీనివాసరావు, రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 836/2019 తేదీ 16-02-2019 SRO వద్ద కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ 301 మరియు ఓపెన్ టు స్కై
రిజర్వు ధర: రూ. 34,16,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల పదహారు వేల మాత్రమే)
ధరావత్తు: రూ.3,41,600/- (అక్షరాల మూడు లక్షల నలభై ఒక వేల ఆరు వందలు మాత్రమే)
ఈ-వేలం తేదీ: 19-07-2025
సమయం: సాయంత్రం 4.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు
చెల్లింపులు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165), పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై డి.డి. ని చెల్లించగలరు.
బిడ్ పెంపుదల: రూ. 10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)
(ప్రతి 5 నిమిషాల గరిష్టంగా అపరిమిత పొడిగింపుకు లోబడి)

నియమ నిబంధనలు
1) ఈ-వేలం ఆన్‌లైన్‌లో 'ఎలా ఉన్నది అలా' ప్రాతిపదికన మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదిక"న నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ పోర్టల్‌లో www.bankeauctions.com నందు నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే టెండర్ల డాక్యుమెంట్ సంబంధించిన ఆన్‌లైన్ బిడ్ ఫామ్ డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం యొక్క నియమాలు, నిబంధనలకు (ఎ) C1auctioners limited. https://www.bankeauctions.com (బి) www.sbi.co.in ను సందర్శించగలరు.
4) ఆసక్తి గల బిడ్డర్లు దయచేసి ఆస్తిని తనిఖీ చేయుటకు మరియు ఈ-వేలం యొక్క ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, సెల్ నెం. 9381287255, 8790945458, 9676719185 ను సంప్రదించగలరు.
గమనిక : ఒకవేళ పైన పేర్కొనబడిన ఈ-వేలం తేదీ నాటికి బకాయిలు చెల్లించకపోతే ఋణం యొక్క ఋణగ్రహీతలకు/హామీదారులకు ఇది ఈ-వేలం యొక్క అమ్మకం గురించి చివరి నోటీసుగా భావించగలరు.

తేది: 03-07-2025
స్థలం: పాల్వంచ
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
e-mail:sbi.20165@sbi.co.in

ఈ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు, SERFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన నోటీస్‌కు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీన పరచుకున్నారు. దిగువ ఋణ ఖాతాకు చెందిన ఆస్తులను "ఎలా ఉన్నది అలా" ప్రతిపాదికన మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికపై ఆస్తిని (SERFAESI చట్టం 2002 క్రింద) ఈ వేలం పద్ధతిలో ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంక్ బకాయి రాబట్టవలెనని దిగువ సంతకం దారు ప్రతిపాదించుచున్నారు.

ఋణగ్రహీత'ల పేరు : శ్రీమతి కొత్తపల్లి ఆశ, భర్త: శ్రీ పాము శ్రీధర్, ఇంటి నెం. 11-5-5/ఎ.జె.ఆర్ హాస్పిటల్, ఖమ్మం అర్బన్, ఖమ్మం జిల్లా మరియు పాము శ్రీధర్, తండ్రి: కృష్ణమూర్తి, ఇ.నెం. 5-99/99, చిన్న వెంకటగిరి క్రాస్ రోడ్డు, హోమ్స్ దగ్గర, ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా.
అకౌంట్ నెం. హోమ్ లోన్ ఖాతా నెం. 41958411519,
టర్మ్ లోన్ నెం. 42070238495,

ఆస్తి విక్రయించి వసూలు చేయవలసిన సొమ్ము: ది. 19-06-2024 నాటికి రూ. 1,01,07,460/- (రూపాయలు. ఒక కోటి ఒక లక్ష ఏడు వేల నాలుగు వందల అరవై మాత్రమే (i) హోమ్ లోన్ మొత్తం: రూ.60,87,805/-(రూపాయలు అరవై లక్షల యనభై ఏడు వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే) (ii) టర్మ్ లోన్ మొత్తం రూ. 40,19,655/- (రూపాయలు. నలభై లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు ఇతర ఖర్చులు.
డిమాండ్ నోటీసు తేది : 19-06-2024.

ఆస్తి షెడ్యూలు (పత్రాల ప్రకారం)
RCC పైకప్పుతో కూడిన (సెమీ ఫినిష్డ్) భవనం బేరింగ్ H.No. 6-336 (అసెస్‌మెంట్ నం. 1215) 1415.35 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యంతో పాటు విద్యుత్ ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో పాటు దాని అనుబంధ ఖాళీ స్థలం 200.00 చదరపు గజాలు, 167.22 చదరపు మీటర్లకు సమానం. ప్లాట్ నంబర్‌లో నిర్మించబడింది. సర్వే సంఖ్యలలో 72/E, 72/E/1, 73/U/1, 52/AA/1, 52/AA/2 & 52/AA/3, 52/2, 52/E/2, 52/E2/1, 52/U1, 52/U2, 52/U1, 52/U2, 336 (భాగం) గుర్రాలపాడు గ్రామం & గ్రామ పంచాయతీ, ఖమ్మం రూరల్ రెవెన్యూ మండలం, ఖమ్మం జిల్లా. శ్రీమతి కొత్తపల్లి ఆశా, W/o. శ్రీ పాము శ్రీధర్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 2354/2023 తేదీ 01-06-2023, ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ వద్ద SRO, ఖమ్మం.
రిజర్వు ధర: రూ. 70,72,000/- (అక్షరాల డెబ్బై లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే)
ధారావత్తు: రూ.7,72,000/- (అక్షరాల ఏడు లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే)
ఈ-వేలం తేదీ: 19-07-2025
సమయం: మధ్యాహ్నం 2.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు
చెల్లింపులు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165), పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై డి.డి. ని చెల్లించగలరు.
బిడ్ పెంపుదల: రూ. 10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే
(ప్రతి 5 నిమిషాల గరిష్టంగా అపరిమిత పొడిగింపుకు లోబడి)

నియమ నిబంధనలు
1) ఈ-వేలం ఆన్‌లైన్‌లో 'ఎలా ఉన్నది అలా' ప్రాతిపదికన మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదిక"న నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ పోర్టల్‌లో www.bankeauctions.com నందు నిర్వహించబడును. ఈ-వేలం బ్యాంక్‌చే టెండర్ల డాక్యుమెంట్ సంబంధించిన ఆన్‌లైన్ బిడ్ ఫామ్ డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం యొక్క నియమాలు, నిబంధనలకు (ఎ) C1auctioners limited. https://www.bankeauctions.com (బి) www.sbi.co.in ను సందర్శించగలరు.
4) ఆసక్తి గల బిడ్డర్లు దయచేసి ఆస్తిని తనిఖీ చేయుటకు మరియు ఈ-వేలం యొక్క ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాస్త్రీ రోడ్ బ్రాంచ్ (20165) పాల్వంచ, సెల్ నెం. 9381287255, 8790945458, 9676719185 ను సంప్రదించగలరు.
గమనిక : ఒకవేళ పైన పేర్కొనబడిన ఈ-వేలం తేదీ నాటికి బకాయిలు చెల్లించకపోతే ఋణం యొక్క ఋణగ్రహీతలకు/హామీదారులకు ఇది ఈ-వేలం యొక్క అమ్మకం గురించి చివరి నోటీసుగా భావించగలరు.

తేది: 03-07-2025
స్థలం: పాల్వంచ
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షున్ని మర్యాదపూర్వం గా కలిసిన గుండాల నరేష్

చిట్యాల జూలై 02( సాక్ష్యం న్యూస్ ):
తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సుప్రీంకోర్టు న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ ఎం. రామచంద్రరావును బుధవారం హైకోర్టులో



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన చిట్యాల బిజెపి పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి,బార్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి,సునీల్ గౌడ్ గోకుల రమణారావు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

కోదాడ జూలై 2 (సాక్ష్యం)
సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా




కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంకు వినతి పత్రం అందజేత

మిర్యాలగూడ డివిజన్ జూలై 02 (సాక్ష్యం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సత్వరమే పరిష్కారం చేయాలని బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని సిపిఎం పోలిట్



బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు అదే విధంగా ఆగస్టు 1న నవ తెలంగాణ దినపత్రిక వార్షికోత్సవానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగిందనీ తెలిపారు వారితో పాటు నవ తెలంగాణ దినపత్రిక సంపాదకులు రాంపల్లి రమేష్ సీజీఎం ప్రభాకర్ పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

చౌటుప్పల్ జులై 02 (సాక్ష్యం)
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా 105 రోజులకు గాను 10,94,990/- రూపాయలు రావడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సల్వాది మోహన్ బాబు తెలియజేశారు. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ సహాయ కమిషనర్ కె. భాస్కర్, దేవస్థానం చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి, గుండ్ల అశోక్, చింతంపల్లి జంగయ్య, ఎల్లంకి రమేష్ చారి, ఎద్దుల పరమేష్ యాదవ్, చేపూరి మహేష్, పబ్బు కిరణ్ గౌడ్, సంఘం యాదమ్మ మల్లేష్, అర్చకులు శివప్రసాద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఏ. సత్తిరెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని మంత్రులకు వినతి

నల్లగొండ(సాక్ష్యం):
నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని



జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి, మరియు రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి గార్లకు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ గారి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని రెవెన్యూ అతిథి గృహంలో కలిసి వినతి పత్రాలు వేరు వేరుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లి నాగరాజు యాదవ్ గారు మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నల్లగొండ జిల్లాకు గతంలో ఉన్న ప్రభుత్వం రెండు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాలో యాదవులకు ప్రాధాన్యత లేదన్నారు. కావున సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న ఈ ప్రభుత్వంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి గతంలో %చీూఖ×% యువజన కాంగ్రెస్ లో పని చేసి పార్టీకి విధేయుడుగా ఉన్న యువ నాయకులకు ఇస్తే బాగుంటుందన్నారు. జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో అండగా ఉంటామని



లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో యాదవ విద్యావంతుల వేదిక అసోసియేట్ అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కుంటిగొర్ల లింగయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు నద్ది శంకర్ యాదవ్, పట్టణ ప్రచార కార్యదర్శి జానాపాటి శంకర్ యాదవ్, పట్టణ కోశాధికారి మోదాల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల సాధనకై జూలై 4న ఛలో సెక్రటేరియట్

### ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికేషన్స్ వేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్

మిర్యాలగూడ డివిజన్,
జూలై 02 (సాక్ష్యం న్యూస్):
రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికేషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4వ తేదిన జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు హాజరై చలో సెక్రటరియేట్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడ లో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం



పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి ￼4000/ నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ రెండవ తేదీనే లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్నిఅమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధనకై ఈ నెల 4వ తేదీన జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివై ఎఫ్ ఐ నాయకులు పాతని శ్రీను, నాగేంద్ర ప్రసాద్, వదుద్,బిక్షం వినోద్, బాబు, ఆశీర్వాదం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంద అడుగుల జాతీయ వార్షికోత్సవ వేడుకలు

కోదాడ జూన్ 2: (సాక్ష్యం)
కోదాడలో 100 అడుగుల జాతీయ జెండా



ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు జే. ఎస్. సెంగార్, రాష్ట్ర అధ్యక్షుడు ఉజ్జిని రవీందర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండా మధుసూదన్ రావు అన్నారు. కోదాడ పట్టణంలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సైనికులతో ఏర్పడిన మొట్టమొదటి జాతీయ జెండా రాష్ట్రంలో ఇదేనని వారు తెలిపారు. దేశభక్తి పెంపొందించేలా జాతీయ జెండా ఏర్పాటుకు కోదాడ వాసులు ఆర్థిక సాయం చేయడం వారి దేశభక్తికి నిదర్శనం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి ఎన్ సీ సీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి నృత్యాలతో కవాతులు చేస్తూ అలరించారు. అంతకుముందు కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు





వేసి నివాళి అర్పించారు. గోపయ్య విగ్రహం వద్ద నుంచి వంద అడుగుల జాతీయ జెండా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ రామారావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ వెంకన్న, పురపాలక మాజీ చైర్ పర్సన్ ప్రమీల, రమేష్, %అఎ౩% ప్రవలిక, ప్రగతి నాగేశ్వరావు, %ఎవశీ% సలీం షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికేర్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

సాక్ష్యం న్యూస్ జులై 02 తొర్రూరు ప్రతినిధి
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని,వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు



ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని,పనిచెయు సిబ్బంది యొక్క



వివరాలను,వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లైతే,జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని,బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని,అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ అధికారి వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ప్రతి మాదిగ పల్లెలో ఘనంగా నిర్వహించాలి

### – జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి

చౌటుప్పల్ జూలై 02 (సాక్ష్యం):
జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ




ఆవిర్భావ దినోత్సవ వేడుకను ప్రతి మాదిగ పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బోయ లింగస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పేరు పక్కన మాదిగ అని రాసి మాదిగల తో పాటు సబ్బండ పీడిత కులాల ఆత్మగౌరవ పతాక గా నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ లను జనాభా ప్రాతిపధికన పంచాలని ఉద్యమించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు చట్టభద్దత సాధించి పెట్టారని అన్నారు. కోట్లాది మాదిగల, ఉపకులాల జీవితాల్లో వెలుగులు విరాజిమ్మే ఫలితాలు ఇచ్చే గొప్ప భవిష్యత్ ను మందకృష్ణ మాదిగ ప్రసాధించాడని అన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమిస్తూనే ఆరోగ్యశ్రీ సాధనలో, పెన్షన్ పెంపు పోరాటల్లో, సబ్బండ కులాలకు వారి హక్కుల సాధన పోరాటాలకు దిక్సుచిగా నిలిచిన మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూలై 7వ తేదీన అంగరంగ వైభవంగా ప్రతి మాదిగ పల్లెలో పండుగ వాతావరణంలాగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రవణ్ కుమార్,సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, బోయ సంపత్, బోయ అరవింద్,తూర్పింటి వంశీ,బోయ వంశీ, అఖిల్, ప్రకాష్,బోయ సృజన్, ఆకాష్, బర్కం అభిలాష్, బర్రె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో ఎస్ఐ యాదవ రెడ్డి చేసిన సేవలు అభినందనీయం

### – ఏసిపి మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్ జులై 02 (సాక్ష్యం )

సుధీర్ఘకాలం పోలీసుశాఖలో ఎస్సై యాదవ రెడ్డి చేసిన సేవలు అభినందనీయమని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ యాదవ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన



కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, రూరల్ సీఐ రాములు, ఎస్ఐ యాదవ రెడ్డి దంపతులను శాలువ, పూలమాలతో సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పోలీసుశాఖకు యాదిరెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.అలాగే తన శేష జీవితం ఆయురారోగ్యాలతో పాటు కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సైలు యాదగిరి, నర్సిరెడ్డి, రామన్నపేట ఎస్సై మల్లయ్య, నారాయణపురం ఎస్సై జగన్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్

మిర్యాలగూడ డివిజన్, జూలై 02 (సాక్ష్యం న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో




వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని విద్యార్థులు విద్యార్థినిలు వస్తాఉంటే అనేక సమస్యలతో ఈ విద్యా సంవత్సరం వారికి స్వాగతం పలుకుతుందని అన్నారు. దామరచర్ల మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కావున వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో సరిపడా బాత్రూం సౌకర్యం కల్పించాలని వాటర్ సౌకర్యం ఆటవస్తులు అందించాలని అన్నారు విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటా ఉన్నారు ఇలాంటి సమస్యలు ప్రభుత్వ పాఠశాలలో కూరుకపోతే పేద మధ్యతరగతి విద్యార్థులు ఏరకంగా చదువుకుంటారని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో దామరచర్ల మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అజయ్ విష్ణు సాగర్ నాగ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు కాప్రా సర్కిల్ పారిశుద్ధ్య కార్మికులు హాజరు కావడం లేదని వినతి

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 2:

ఈ నెల 9 న దేశ వ్యాప్త సమ్మె ఉన్న కారణంగా కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరు కావడంలేదని కాప్రా ఏఎంహెచ్ ఓ మధుసూదన్ రావు, ఎస్ఎస్ సుదర్శన్ కి కాప్రా బిఆర్టియు అధ్యక్షుడు కురుమన్న, పారిశుద్ధ్య కార్మికులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.బీఆర్ టి యు కాప్రా సర్కిల్ మున్సిపల్ అధ్యక్షుడు కురుమన్న ఆధ్వర్యంలో మిరియాల సాయిలు, నరసింహ, కె.రాజు, జాను, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలి: ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 2 (సాక్ష్యం న్యూస్):

మహబూబాబాద్ జిల్లాలో జరిగిన



పార్లమెంట్, నియోజకవర్గం ల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి , ఈనెల 4న హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రానున్నారని,కావున అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ , పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో పోట్ల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరుగుతున్న సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్, ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్ , పాల్గొన్నారు అనంతరం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. 4వ తేదీన హైదరాబాద్లో జరిగే సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని అన్ని నియోజవర్గాల నుండి కార్యకర్తలను సభకు తీసుకెళ్లేందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జిలు పూర్తి బాధ్యతలు వహించాలని అన్నారు. రాబోయే 2029 వరకు అబ్జర్వర్లు గా ఉ ంటారు.మనం చేసే ప్రతి కార్యక్రమంలో వీరు భాగస్వామ్యం అయిఉంటారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధికి 10 రెట్ల అభివృద్ధి 15 నెలలో చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీ దీ అని ఈ సందర్భంగా తెలియజేశారు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు చాలా సంతోషముగా ఉన్నారని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారులోకి వచ్చిన 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, ఇలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉ ందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా. నియోజవర్గ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ. ప్రభుత్వ



పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ నాయకులంతా జూలై 4వ తేదీన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ రెడ్డి ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు,మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘమయి ,భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య,స్వర్ణ కుమారి పీసిసి జనరల్ సెక్రటరీ ,ప్రధాన కార్యదర్శి,సీతారాం , మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఆయిల్ పామ్ సాగులో తక్కువ పెట్టుబడితో అధిక లాభం

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 2జులై:

తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణ పైన దృష్టి సారించి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానం లో ఉండేలా రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు హవేలీ ఘనపూర్ రైతు వేదికలో ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం యొక్క సమీక్ష సమావేశం నిర్వహణ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యం కేటాయించగా, ఉద్యాన శాఖ లో అధికారుల కొరత ఉన్నందున, గత 15 రోజుల క్రితం ప్రతీ %ూజుూ% వారిగా 30 ఎకరాల చొప్పున లక్ష్యంగా కేటాయించడం జరిగింది. తదనుగునంగా ఇప్పటివరకు గుర్తించిన రైతులు వివరాలను, తదుపరి కార్యచరణ గురించి సమీక్షించారు. మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 1677 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. అందులోనుండి 771 ఎకరాలు ఆయిల్ పామ్ తోటలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆయిల్ పామ్ పంట విస్తరణ పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెవెల్ లో సమీక్షలు నిర్వహిస్తునందున, మిగిలిన లక్ష్యాలను కూడా త్వరితగతిన వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. దేశానికే సరిపడా పామ్ ఆయిల్ ఉత్పత్తి చేసే సామర్థ్యం రైతులకు ఉందని గమనించి ఉద్యాన శాఖ ద్వారా మొక్కలతో పాటు పంట సాగుకు అవసర అయ్యే డ్రిప్ ఇరిగేషన్ సిస్టం ని రాయితీ పైన అందిస్తుందన్నారు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ..ఇందుకోసం అవసరమైన పెట్టుబడి సాయాన్ని రైతులకు అందజేస్తోందన్నారు . మొక్కల అందజేత నుంచి ఎరువులు, డ్రిప్పు పరికరాలు, అంతర పంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తోందని..ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీ రైతులకు 90 శాతం, ఇతర వర్గాల రైతులకు 80 శాతం చొప్పున రాయితీ సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. నాటిన 4 ఏట నుంచి 30 ఏళ్ల వరకూ రైతులకు ఆయిల్ పామ్ తోటల ఫలసాయం అందుతుందన్నారు ఆయిల్ పామ్ పంట పండించడం ద్వారా రైతు సుస్థిర ఆదాయం నికరంగా ఎకరాకు 1,50,



000 పొందవచ్చని, చీడ పీడలు బాధ తక్కువగా ఉంటుందని, కోతుల, ప్రకృతి వైపరీత్యాల, దొంగల బెడద ఉండదు కావున వరి వేసే రైతులు పంట మార్పిడి దిశగా ప్రోత్సహించాలని కోరడం జరిగింది.అంతేకాకుండా కాకుండా ప్రభుత్వం తరుపున రాయితీలు ఎకరాకు రూ.50,918/- చొప్పున అందిస్తున్నది. కావున మెదక్ జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందవలసిందిగా కోరడం జరుగుచున్నది. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, రాష్ట్రీయ ఆఫీస్ నుండి మెదక్ జిల్లా కు స్పెషల్ ఆఫీసర్ గా నియమించబడిన ఉద్యాన జాయింట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా వుందని %××ూా=% ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగింది. మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు %వీ/о%. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగినది. 9%ఇ%9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి (%ంతీఱaఅస్త్రబశ్రీఖతీ ఎవ్త్రశీం%) లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చును. అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్, జిల్లా ఉ ద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , మెదక్ ఉప సంచాలకులు విజయ నిర్మల, నర్సాపూర్ వ్యవసాయ ఉప సంచాలకులు సంధ్యా రాణి, కౌడిపల్లి ఉప సంచాలకులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు ,పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ,మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ రావు మరియు ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఖాల సాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట జులై 2 ( సాక్ష్యం న్యూస్ ):

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని పాఖాల ఆయకట్టు కింద పంట సాగుకు గాను పాఖాల సాగునీటిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం 18 ఫీట్లు నిలువ ఉన్న పాఖాల నీటిని వృధా చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. నాణ్యత గల విత్తనం తక్కువ కాలం పంట విత్తనాన్ని ఎంచుకోవాలన్నారు. వర్షకాలం పంట తొందరగా చేతికందితే రబీ పంట సాగుకు అనుకూలంగా ఉ ంటుందన్నారు.రబీ పంట సమయంలో వడగండ్ల వర్షలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈవిషయం వ్యవసాయ శాస్త్రవేత్తలతో చర్చించి వర్షకాలం పంట సాగుకు జులై నెలలో నీటిని ఇవ్వడం వల్ల డిసెంబర్ పంట చెతికందుతుందన్నారు. రబీ పంట జనవరిలో వరినాట్లు పూర్తి చేసుకుంటే వేసవిలో వాతవరణం అనుకూలంగా ఉ న్న సమయంలో రబీ పంట చేతికి వస్తుందన్నారు. వేసవిలో వడగండ్ల వర్షాల బారీనుండి తప్పించుకోవచ్చునన్నారు.రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు. పాఖాల సరస్సు తూము షెట్టర్లను రిపేరు చేసి నీటి



లీకెజీని అరికట్టామన్నారు. పంట కాలువలలోని చెత్త,చెదారాన్ని నిధులు కేటాయించి తొలగించడం జరిగిందని,వచ్చే సీజన్ వరకు మిగిలిపోయిన కాలువల లైనింగ్ పనులు చేయిస్తామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జనయ్య మాట్లాడుతూ రబీ సీజన్ పంట కోత దశకు చేరుకొనే నాటికి జూన్ మాసం రావడంతో అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గత నెలలో రైతులు,వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగిందన్నారు.రైతుల కోరిక మేరకు ఆగస్టు నెలలో కాకుండా జులై నెలలోనే పాకాల నీటిని అందిస్తే ఈ సమస్య ఉత్పన్నం కాదని తెలపడంతో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం జులైలోనే నీటిని విడుదల శుభ పరిణామం అని అన్నారు. భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులను అందించేవిధంగా వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రొఫెసర్ వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎరువుల వ్యాపారం చేసే వారు బాగుపడినంతగా రైతు బాగుపడడం లేదన్నారు. రైతులు జాగ్రత్తపడాల్సిన సమయం అసన్నమైందన్నారు. రైతులు చైతన్యంతో అధునాతన సాగు విధానాలను పాటించాలన్నారు.రాబోయే రోజులలో తెలంగాణ రైతులు పండించిన ఉ త్పత్తులను ఇతర దేశాలకు అందించే స్థాయికి ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జనయ్య ,ప్రొఫెసర్ వెంకట నారాయణ గౌడ్ ,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ల జగన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్ , ఐబీ డీఈ రమేష్ , ఖానాపురం తహశీల్దార్ ఎన్ .రమేష్ , ఐలేష్ ,కాంగ్రెస్ నాయకులు వేములపల్లి వెంకటప్రసాద్ ,మండవ ప్రసాద్ ,పర్చూరి సుబ్బారావు, వల్లె శ్రీనివాస్ ,షేక్ ముస్తాఫ , వీరంనేని సాగర్ ,పూల్ సింగ్ , ఎస్ కె.లాల్ సాహెబ్ ,గిరగాని నర్సయ్య గౌడ్ , చెదుపాక ఉపేందర్ ,కొరె రాములు ,వేముల సాంబయ్యగౌడ్ ,కర్నాటి పార్వతమ్మ , ఐబీ ఏఈ లు ,ఐబీ వర్క్ ఇన్ స్పెక్టర్ మనోహార్ స్వామి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 2 (సాక్ష్యం న్యూస్):

బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు,బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉ త్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను




వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు,

ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గడ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు, బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు, అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ - %శ×% , అనే పోస్టర్ ను ఆవిష్కరించారు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098 , 112 ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎపి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన జగన్

### ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

భీమవరం,జులై2(సాక్ష్యం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి అప్పుల పాల్జేశారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా.. జగన్ ఐదేళ్ల పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో విస్తృతమైన సంక్షేమ అజెండాను ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో రెండు పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. ఈ మేరకు మంత్రి నిమ్మల రామానాయుడు ఈ రెండు పథకాల గురించి కీలక ప్రకటన చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి తీసుకువస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అలాగే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై వివరిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూసిన ప్రజలు తమది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని పేర్కొన్నారు. పేదరికాన్ని పారద్రోలేలా మార్గదర్శకుల సహకారంతో పీ4ను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే ప్రతి ఇంటికి సంక్షేమాన్ని, ప్రగతిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు.

## కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు

న్యూఢిల్లీ,జులై 2(సాక్ష్యం): కర్నూలు- విజయవాడ మధ్య ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు దిల్లీ నుంచి వర్చువల్‌గా దీన్ని ప్రారంభించారు. వారానికి మూడు రోజులపాటు కర్నూలు-విజయవాడ మధ్య సర్వీసులను ఇండిగో సంస్థ నడపనుంది. త్వరలో ప్రతిరోజూ ఉండేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కర్నూలు నుంచి మిగిలిన ప్రాంతాలకు కూడా సర్వీసులు నడిపేలా చూస్తామన్నారు. విమాన సర్వీసుల ప్రారంభం సందర్భంగా విమానాశ్రయం వద్ద మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి తదితరులు ప్రయాణికులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కర్నూలు డిప్యూటీ కలెక్టర్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పేరుతో చంద్రబాబు దోపిడీ

### మాజీ ఎంపి హర్షకుమార్ ఆరోపణలు

అమలాపురం,జులై 2(సాక్ష్యం): ప్రాజెక్టుల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం దోచుకుంటోందని మాజీ ఎంపీ హర్షకుమార్ ఆరోపించారు. అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యమంత్రులకు నచ్చిన కాంట్రాక్టర్లకే పనులు కట్టబెడుతున్నారు. చంద్రబాబుకు సవాల్ విసురుతున్నాను. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేరు. చంద్రబాబు అబద్ధాలు చెప్పడంలో ఎక్స్‌పర్ట్. డయాఫ్రం వాల్ కడుతున్న ప్రాంతం సరైంది కాదు. రానున్నది వర్షాకాలం.. వరదల సమయం? అంచనాలు మించి వరద ప్రవాహం ఉంటుంది. డయాఫ్రం వాల్, కాపర్ డామ్‌ల నిర్మాణం గురించి నేను ఎప్పుడో చెప్పాను. వాటి నిర్మాణం అంత సులువు కాదని తెలిపారు. ఇది కూడా చదవండి: ఎనౌనీబాబు: నారాయణ మూర్తి వారానికి 70 గంటలు పనిచేయాలన్నారు.. కానీ, పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏమాత్రం ఆదమరుపుగా ఉన్న గోదావరి జిల్లాలకు పెను ప్రమాదం పొంచి ఉంటుంది. వరదల కారణంగా మరో 15 రోజుల్లో ప్రాజెక్టు పనులు నిలిచిపోతాయి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల ప్రయోజనం ఉండదు. దానిలో సంవత్సరం అంతా నీరు అందుబాటులో ఉండదు. దానికోసం రూ.82 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామంటున్నారు. అక్కడ మంచి మంచి భూములు తీసుకుని రైతుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారు. ప్రాజెక్టు పేరుతో డబ్బు దోచుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. బనకచర్లను కేంద్రం ఆపివేయడం పట్ల పూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు చెప్పినట్లుగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతున్నారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు డబ్బులు ఇంజన్ సర్కార్. తెలుగుదేశం ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళితే ఛీదరింపులు ఎదుర్కొంటారు. నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు తదితర పథకాలపై ప్రజలు నిలదీస్తారు. గడిచిన ఏడాది కాలంలో చంద్రబాబు ఓటమిని ఎమ్మెల్యేలపై పెట్టాలని చూస్తున్నారు. గడచిన ప్రభుత్వంలో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన చంద్రబాబు ఇప్పుడు మళ్లీ అదే అక్రమాలకు పాల్పడుతున్నారు. పర్యావరణ సమతుల్యత పాటించాలనే కనీస పరిజ్ఞానం చంద్రబాబుకు లేదు.‘ అని హర్షకుమార్ ధ్వజమెత్తారు.

## జైలునుంచి వంశీ విడుదల

విజయవాడ,జులై 2(సాక్ష్యం): మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ విడుదలయ్యారు. బుధవారం విజయవాడ జైలు నుంచి వంశీ విడుదల అయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో మధ్యాహ్నం వంశీ బెయిల్ ఆర్డర్ కాపీలతో విజయవాడ సబ్ జైలుకు ఆయన తరపు న్యాయవాదులు చేరుకున్నారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నాని, తలశిల రఘురామ్ కూడా సబ్ జైలు దగ్గరకు వచ్చారు. జైలు అధికారులకు వంశీ న్యాయవాదులు బెయిల్ ఆర్డర్ కాపీలను సమర్పించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే జైలు నుంచి బయటకు వచ్చారు. కాగా.. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్న విషయం తెలిసిందే. కాగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగియగా.. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాగే వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది.


# పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

### ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు

### రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం

### స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు

### తుమ్మిశిల ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు




చిత్తూరు,జులై 2(సాక్ష్యం): రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు.'అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు.చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపులేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం-హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు.

రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి.రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. 1000 మంది మహిళా లబ్ధిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లను, 3041 మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్‌మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుందన్నారు. అలాగే పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ -సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికుల రుణమాఫీకి 33కోట్లు

### 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి

### పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు




పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ర్డర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

# తెలంగాణలో విస్తారంగా వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

### శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన



వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది. శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## తమిళనాడులో పవన్‌పై కేసు

### మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు మాధవ్

విజయవాడ,జులై 2(సాక్ష్యం): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.పవన్ కల్యాణ్, బీజేపీ నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే ఓటమి తథ్యమని పీవీఎన్ మాధవ్ తెలిపారు. తమిళనాడులోదుర్మార్గపు పాలన ఉందని విమర్శించారు. సనాతన ధర్మం నాశనం అయిపోవాలని, వేదాంగాలపైన నీచమైన ఆలోచన కలిగిన ప్రభుత్వం తమిళనాడులో ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పుకొచ్చారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని పీవీఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను కూడా మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు. అయోధ్యలాగా తిరుపతి తిరుమలను మద్యం, మాంస రహితంగా, అన్యమత ప్రచార రహితంగా చేయాలని అన్నారు. దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.

## రాష్ట్రానికి తగిన యూరియా కేటాయించండి

### కేంద్రానికి లేఖరాసిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జులై 2(సాక్ష్యం): రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్‌నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు.అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశిరచిన సప్లై ప్లాన్ ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపో÷-టర్గ÷డ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్‌పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరాపై కేంద్రం తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జులై నెలకు కేటాయించిన 0.97 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియాకు నౌకలను కేటాయించాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి తెలంగాణకు స్వదేశీ యూరియా సరఫరాను 30,800 టన్నుల నుంచి 60,000 టన్నులకు పెంచాలని వినతి చేశారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు తలెత్తిన యూరియా లోటును భర్తీ చేయడానికి అదనపు కోటాను కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లేఖలో కోరారు.

## సంతోష్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని
# వినతిపత్రం సమర్పించిన వెల్ఫేర్ అసోసియేషన్



**మల్కాజిగిరి జూలై 02 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటీవల నూతనంగా ఎన్నికైన సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం సాయి నగర్ లోని కార్పొరేటర్ సునీత యాదవ్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంతోష్ నగర్ కాలనీలో మంచినీటి సమస్య ఉ ందని, ఒక పవర్ బోరు మంజూరు చేయాలని, అదేవిధంగా స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయాలని మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బ్రహ్మయ్య, రాము, కిట్టు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ సర్కిల్ జులై 02 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ సర్కిల్ బొరాణి కమిటీలో మొహరం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, నంది కంటి శ్రీధర్, అనిల్ కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం వెంకటపురం డివిజన్లోని సాయి బృందావనం కాలనీలో 12 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నంది కంటి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అమర్ బాయ్, యూసుఫ్, మోసిన్, ప్రభాకర్, విజయ్ శేఖర్, మురళి గౌడ్, జమందర్, జెడి నర్సింగ్, జనార్ధన్, సదానంద్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్
- అభివృద్ధిలో అగ్రగామి మెదక్ నియోజకవర్గం
- మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3.65 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మెప్మా ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన ఎమ్మెల్యే
- మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు 03 కోట్ల 53 లక్షలు రుణాలకు చెక్కు అందజేత
- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 2జులై** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యులు మైనం పల్లి రోహిత్ రావు. ఈ సందర్భంగా మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు 30 కోట్ల రూపాయల తో మెదక్ చర్చి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశామన్నారు. ఈరోజు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో. 03 కోట్ల 65 లక్షలు రూపాయలతో సుభాష్ నగర్ కాలనీలో కోటి 40 లక్షల రూపాయల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశామని,2 కోట్ల 13 లక్షల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చిలో మేన్ గేట్ నుండి చర్చి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. 8 లక్షల రూపాయల వ్యయంతో వెంకట్రావు నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంనిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నాలుగేళ్లలో మెదక్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారు. అనంతరం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు శానిటేషన్ పరికరాలు రైన్ కోట్స్, మాస్కులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్స్,ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 02 :** పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని నిజామాబాద్కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ, దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. వార్డు లా వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును పై మండిపడ్డారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని ఆయనఅన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్తోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించిరుణాలుమంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత ప ర్య వే క్ష ణ జ ర పా ల ని స్ చిం చా ర ు. కాగా,పచ్చదనాన్నిపెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలుజరిపించాలని,అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనాఇబ్బందులు ఉ న్నాయాఅనిఅడిగితెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు, తహసిల్దార్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన
# మండల బిజెపి యువ నాయకులు అశోక సాదుల



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను హాస్పిటల్ లో పరామర్శించిన భారతీయ జనతాపార్టీ శివంపేట మండల యువ నాయకులు అశోక్ సాదుల బీజేపీ సీనియర్ నాయకులు వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంధర్, హవేలీ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్ రెడ్డి తదితరులు పరామర్శించారు. అనంతరం రఘునందన్ రావు అశోక్ సాదుల తో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శివ్వంపేట మండలంలోని ప్రతి గ్రామంలో గెలిచి బీజేపీ జెండాను ఎగరవేయాలని తెలిపారు అని అశోక్ సాదుల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో నీలి నాగేష్, చంద్రంగౌడ్ విశ్వ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- రూ. 50 కోట్ల అభివృద్ధి పనులు



**నర్సంపేట, జూలై 2 (సాక్ష్యం న్యూస్) :** ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలలో రూ. 50 కోట్ల వ్యయంతో నిర్మించిన, నిర్మాణం చేపట్టే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తు, శంకుస్థాపనలు బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమీనాబాద్ నుండి దీక్షకుంట వరకు వయా దుబ్బతండా వరకు రూ. 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, ఎల్లయ్యగూడెం నుండి బాపునగర్ వరకు రూ. 2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, ఎల్లయ్యగూడెం నంబర్ .02 కాలనీ నుండి అవుసలి తండా వరకు రూ. 2 కోట్ల 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, పాపయ్యపేట నుండి అయోధ్యనగర్ వరకు రూ. 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్దరణకు, అమీనాబాద్ నుండి శంకరం తండా వరకు రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణమునకు , గొల్లపల్లి నుండి ఈర్యా తండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి , ఈర్యా తండా ఎక్స్ రోడ్డు నుండి బాల్యానాయక్ తండా వరకు రూ. 1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపనలు చేయడం జరిగిందన్నారు. అలాగే చెన్నారావుపేట నుండి కేసముద్రం రోడ్డు(తిమ్మరానిపహాడ్ క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు) బీటీ రోడ్డు విస్తరణ పనులు, నెక్కొండ నుండి సంగెం రోడ్డు ( చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు, జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించామన్నారు. బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులు తప్పనున్నాయని అన్నారు. ప్రజల మంచి చేయడమే కోసమే పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, పెండెం రామానంద్, పంచాయతీ రాజ్ డీఈ మోహన్రావు, ఆర్ అండ్ బీ డీఈ రమాదేవి, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్రెడ్డి, బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ కాంగ్రెస్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్, ఎస్సి సెల్, కిసాన్ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గం
# సమగ్ర అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే పద్మారావు గౌడ్





**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 2...** అభివృద్ధి పథంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామని, నిధుల కొరతకు వెనుకాడకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ డివిజన్ పరిధిలో బుధవారం సుమారు రూ.75 లక్షల విలువజేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. చిలకలగుడా లోని వెంకటేశ్వర నగర్ లో రూ.25 లక్షలు, మార్కండేయ నగర్ లో రూ.28 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు, సితాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో రూ.14 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో ప్రజలు ఏ ఇబ్బందులు ఎదుర్కోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, అధికారులు నిర్లక్షంగా వ్యవహరించరాదని సూచించారు. అధికార యంత్రాంగం వర్షా కాలంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక కార్పొరేటర్ లతో సమన్వయ%శీ% ఏర్పరుచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ సితాఫలమండీ డివిజన్ లో వివిధ అభివృద్ధి పనులను చురుకుగా చేపడుతున్నామని తెలిపారు. బీ.ఆర్.ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు స్వర్ణ లతా, కౌశిక్ లతో పాటి వివిధ విభాగాల అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో దొడ్డి కొమురయ్య కురుమ 78 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కురుమ యువ చైతన్య సమితి
రాష్ట అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ

**సికింద్రాబాద్, సాక్ష్యం జులై 2:**



జులై 4 న తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 78 వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ లోని ప్రతి గ్రామంలో, మండల కేంద్రం లో, జిల్లా కేంద్రం లో నిర్వహించి నివాళులు అర్పించాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ (జీ ఎన్ కే)పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలో వారు మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని,తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి రోజు ఘనంగా నివాళులర్పించాలని కోరారు.

## ఎమ్మెల్యే పల్లాపరామర్శించిన
# జనగామ జిల్లా తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ నాయకులు



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** ఇటీవల ప్రమాదానికి గురై,శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని బుధవారం రోజున జనగామ జిల్లా తరిగొప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు కలిసారు, సార్ గారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వాళ్ళు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి ,మాజి వెంకట్ రెడ్డి ,మాజి ఎంపీపీ హరిత సుదర్శన్ మాజి ఎంపిటిసి జుమ్లాల్ నాయక్ ,మాజి వైస్ ఎంపీపీ చెన్నూరి సంజీవులు వంగపల్లి రామరాజులు ,బుస యాదయ్య ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి తాళ్లపెల్లి రాజేశ్వర్,సాయిల్లా రాజు వెంకట్ రాజయ్య తుపాకుల సత్తయ్య సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక జలమండలి
# మేనేజర్‌గా వినయ్ కుమార్ బాధ్యతలు




**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 2...** తార్నాక జలమండలి మేనేజర్ గా వినయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తార్నాక డివిజన్ పరిధిలోని జలమండలి సంబంధిత సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచిస్తూ వినయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# మేడారం మహా జాతర షెడ్యూల్ విడుదల చేసిన పూజారులు




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం ప్రకటించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది అనగా 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. జనవరి 28న సాయంత్రం 6గంటలకు సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులు గద్దెలకు చేరుకుంటారు. 29న సాయంత్రం 6 గంటలకు సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని, 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశం ఉంటుందని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ,కార్యదర్శి చందా గోపాల్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


పూజారుల (వడ్డెలు) సంఘం
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం
శ్రీ సమ్మక్క - సారలమ్మ (తాడ్వాయి) మండలం,
ములుగు జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
రిజిస్ట్రేషన్ నెం: 22

| | | |
|---|---|---|
| 28-01-2026 | | |
| 29-01-2026 | | |
| 30-01-2026 | | |
| 31-01-2026 | | |

### తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని వారి నివాసంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉ ఒటుందని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.. మంత్రి కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో ఝాన్సీ రెడ్డి గారి పాత్ర ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు..

### ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన డైరెక్టర్లు



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన ఎమ్మెల్యేను బుధవారం రోజున మర్యాదపూర్వక కలిసి. పరామర్శించిన జనగామ జిల్లా వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్లు సెవెల్లి మధు, దండిగా మహేష్, బీఆర్ఎస్ నాయకులు గుదిలియా త్రియంబకేష్.లింగాల ఘణపూర్ మండల యువజన విభాగ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి. తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ కంపెనీ వేసిన మట్టి రోడ్డుకు బిల్లు

### జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు

**అడ్డాకుల, జూలై 2 సాక్ష్యం న్యూస్** స్నేహ చికెన్ కంపెనీ ఉచితంగా వేసిన మట్టి రోడ్డుకు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఎం.బి రికార్డు చేయించారని మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ నాయకులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలోని చౌట చెరువులో రోడ్డు నిర్మాణ కోసం మట్టిని తరలించి దాసర్ పల్లి గ్రామానికి స్నేహ చికెన్ కంపెనీ ఉచితంగా మట్టి రోడ్డు వేసిందని, అందుకుగాను పొన్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ రోడ్డుకు 2 లక్షల రూపాయల ఎం.బి రికార్డు చేయించారని బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విషయం గురించి ఏ.ఈ , డి. ఈ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కావలి కృష్ణయ్య, నర్సింహా రెడ్డి, రంజిత్ రెడ్డి, శంకర్ రెడ్డి, జాజాల రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



### జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఏర్పాటు కొరకు

## డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన న్యాయవాదులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 2(సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏర్పాటు కొరకై డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిసిన మహబూబాబాద్ మాజీ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు, వారితో పాటు న్యాయవాదులు కలిసినారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ కేంద్రానికి సివిల్ జడ్జి కోర్ట్ జూనియర్ ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది దీనికి స్పందించిన డాక్టర్ రామచంద్రనాయక్ త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సబ్ కోర్ట్ ఏ జి పి ఆరెల్లి శ్రీనివాస్ తొర్రూర్ ఏజిపి లింగాల శ్రీనివాస్ న్యాయవాదులు బానోత్ లీలు ,తణుకు నూరి సైదులు, బాష్ ఫరీద్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### – అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్







**నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 2(సాక్ష్యం న్యూస్)** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం, భరోసా కలుగుతాయని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విస్తృతంగా పర్యటించి అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్ళి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అర్బన్ హెల్త్ సెంటర్ కు రోజుకు ఎంతమంది ఓపి (అవుట్ పేషంట్స్,), ఐ పీ (ఇన్ పేషంట్స్) వస్తుంటారని అక్కడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు నగరిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను, మందుల పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెంటర్ కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లి పట్టణంలోని ధూల్ పేటలో గల అంగన్వాడి కేంద్రానికి ఆకస్మికంగా వెళ్లిన అదనపు కలెక్టర్ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన తీరును పరిశీలించారు. కేంద్రంలో మొత్తం ఎంతమంది చిన్నారులు ఉన్నారని అడిగి, చిన్నారుల ఎత్తు, బరువు ను చూశారు. కేంద్రానికి వచ్చిన ఆట పరికరాలు, బోధనా పరికరాలతో పాటు బియ్యాన్ని,కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

**ఉర్దూ పాఠశాలను మార్చాలని ఆదేశం**

ధూల్ పేట లోని ఓ అద్దె భవనంలో కొనసాగుతున్న హాజిఖాన్ పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య( 25 మంది) ను బట్టి హాజిఖాన్ పేటలోని ఆ ఉర్దూ పాఠశాలను ధూల్ పేటలోని అద్దె భవనంలో గత కొన్నేళ్ళ నుంచి కొనసాగిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఆ భవనం కూలిపోయే స్థితికి చేరింది. బుధవారం ఆ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వెంటనే ఆ ఉర్దూ పాఠశాలను కూరగాయల మార్కెట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలోకి మార్చాలని ఎంఈఓ బాలాజీని ఆదేశించారు.

### ఐఎఫ్‌టియు జిల్లా నాలుగో మహాసభ విజయవంతం







**గద్వాల జూలై 2(సాక్ష్యం న్యూస్)** ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గద్వాల పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వాల్మీకి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారుర్యాలీ అనంతరం వాల్మీకి భవన్లో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అధ్యక్ష జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య వక్తగా ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 29 చట్టాలను సవరించి నాలుగు కోట్లుగా మార్చి పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా చట్టాన్ని రూపొందించారు,8 గంటల పని దినంలో మరల పద్దెనిమిది గంటల పని దినాన్ని తీసుకోరావడానికి కుట్రలు చేస్తున్నారు దీనితో కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చిన్న ఉద్యోగాలు ఉన్న హక్కులు చట్టాల రద్దుతో శ్రమజీవులుగా బానిసలుగా మార్చబోతుంది కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మిక వివిధ సమ్మెలో పోరాటాల్లో కోట్లాదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించాలని తెలియజేశారు.ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితనం పోరాల్సిన అవక్షకత నేడే మరిత పెరిగిందని గ్రహించి ఉ ద్యమాలకు సిద్ధం కావాలని ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తుంది. న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తూ కనీస వేతనాలు కార్మిక వర్గాన్ని అమలు చేయట్లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేతనాల పేరుతో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టడం అందమైన పేర్లతో కార్మికులను నిలువు దోపిడీ పాల్పడుతూ గద్వాల్ జిల్లా గ్రామపంచాయతీ రైస్ మిల్ భవన నిర్మాణం మిషన్ హమాలీతో పాటు వివిధ రంగాల పంచాయతీ కార్మికుల వర్గాన్ని సంఘటన చేసి జిల్లాలో కార్మికుల ఉద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగు కోసం వేతనాల పెంపు కోసం కూలీల పెంపు కార్మికుల హక్కు కోసం చట్టాల అమలు కోసం ఎన్నో సమరసిరిలా పోరాటాలు చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమిచేడు కార్తీక్,కోళ్ల అంజి, దానయ్య,హలీం పాషా, హరీష్, జుల్లకల్ మధు కొండాపురం నర్సింలు నాగరాజు,గోవిందు, బజరమ్మ, మద్దిలేటి, తిమ్మన్న, శాంతన్న, సత్యన్నా, సువార్తమ్మ, రంగమ్మ, సంధ్యారాణి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన మూడు వ్యతిరేక చట్టాలను తొలగించాలి..



**దేవరకద్ర జూలై 2(సాక్ష్యం న్యూస్)** కేంద్ర ప్రభుత్వము తీసుకుని వచ్చిన మూడు వ్యతిరేక చట్టాలను వెంటనే తొలగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము, కృష్ణ, డిమాండ్ చేశారు. ఏ ఐ యు కె ఎస్ రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర మొదటి మహాసభను మహబూబ్నగర్ కేంద్రంలో నిర్వహించుకోవడానికి సన్నగా కార్యక్రమాన్ని దేవరకద్ర మార్కెట్ యార్డులో బుధవారం ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము, సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ కృష్ణ మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి వచ్చిన తర్వాత మూడు నెలల చట్టాలు రైతులకు వ్యతిరేకంగా తీసుకురావడం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సామ్రాజ్యవాదులకు దళారీ బూర్జ్వాలకు భూస్వాములకు అనుకూలంగా ఈ యొక్క నరేంద్ర మోడీ చట్టాలు తీసుకురావడం జరిగింది 80 శాతం ఉన్న రైతాంగం కనీసం మద్దతు ధర లేక రోజు దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయం గిట్ట గిట్టుబాటు కాక వలస జీవులుగా ఇతర సుధీర ప్రాంతాలకు వెళ్తున్నారు. పనుల్లేక అనేక ఇబ్బందులకు గురవుతూ రోడ్డు పక్కన అడక్కుతినే పరిస్థితి ఈరోజు రైతాంగానికి వచ్చింది అప్పులు పుట్టక బ్యాంకుల చుట్టూ కాళ్లు అడిగేలా తిరుగుతున్న ఏ ప్రభుత్వానికి పట్టట్లేదు కనీసం అన్నం పెట్టే రైతులు ఆదుకుందామనే కనీస జ్ఞానం కూడా ఈ యొక్క పాలకులకు రావట్లేదు కాబట్టి రైతులు ఐక్యమత్యంతో పోరాటాలు నిర్వహిస్తే తప్ప ఈ దేశం కార్మిక కర్షక రాజ్యం నిర్మాణం అయితే ప్రజల రైతుల కార్మికుల కష్టాలు పరిష్కరించబడతాయి కావున ఈ దేశంలో కార్మిక కర్షకుల ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు మహబూబ్నగర్ లో జరిగే ఏఐయుకేఎస్ మొదటి మహాసభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క సన్నాక సభలో ఆరు తారీఖున ఈనెల మహబూబ్నగర్లో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. సిహెచ్ రామచందర్ కొండారెడ్డి యాదగిరి భగవంతు కొండ నర్సింలు శివారెడ్డి కోళ్ల అంజన్న రాజన్న తోపాటు టియుసిఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

### దేశిఇటిక్యాల పాఠశాలలో బ్యాగులు, పుస్తకాల వితరణ



**నాగర్ కర్నూల్ : జూలై 2(సాక్ష్యం న్యూస్)** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశిటిక్యాల ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్ ఎం.మంజుల ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి దూరెడ్డి లక్ష్మారెడ్డి తన తండ్రి కీర్తిశేషులు జంగిరెడ్డి జ్ఞాపకార్థం 40 వేలకు పైగా తన స్వంత నిధులు వెచ్చించి విద్యార్థులకు బ్యాగులను,నోట్ పుస్తకాలను మండల విద్యాధికారి కోట్ల భాస్కర్ రెడ్డి,కౌన్సిలర్ దూరెడ్డి అచ్యుతారెడ్డి,కాంప్లెక్ హెచ్.ఎం.మంజుల, ఎస్.తిరుపతి రెడ్డి లచే విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ గతంలోను వీరు విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించారని అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని తల్లిదండ్రులను కోరుతూ,నాణ్యమైన విద్యను అందించాలని,ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామన్నారు.ఈ సందర్భంగా దాతను అభినందించారు.కౌన్సిలర్ అచ్యుతా రెడ్డి మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సహకారంతో కోటి రూపాయలు నిధులు వెచ్చించి శంకుస్థాపన చేయించామని నిర్మాణ పనులను త్వరలో చేపడతామని,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి,గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలు సత్వరం పరిష్కారం చేయాలి

### – జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూలై 2(సాక్ష్యం న్యూస్)** వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు, దివ్యాంగుల కు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం నిర్వహించిన ప్రజా వాణిలో వృద్ధులు, దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గత నెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.గత ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన అర్జీలు పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి లో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార, సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘాన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్

సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు? అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుడ్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకద్జాను ఫెవీలియన్‌కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %హూ%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

## టీమ్‌ఇండియా క్రికెటర్లకు అలెర్ట్

### హోటల్ నుంచి బయటకు రావొద్దని ఆదేశం

అండర్సన్– తెండుల్కర్ టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్‌లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హోటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్‌ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హోటల్ లోపలే ఉండాలని



పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు.అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హోటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు. మంగళవారం కెప్టెన్ శుభమన్ గిల్ సహా 8మంది ఆటగాళ్లు ఎడ్జ్‌బాస్టన్‌లో ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనగా మిగిలిన 10 మంది విశ్రాంతి తీసుకున్నారు. గంట తర్వాత సెంటినరీ స్క్వేర్‌లో నిర్బంధం ఎత్తేశామని రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించారు.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. బుధవారం రిలీజైన టెస్టు ర్యాంకింగ్స్‌లో పంత్ కెరీర్ అత్యుత్తమ స్థానం దక్కించుకున్నాడు. ప్రస్తుతం 801 రేటింగ్స్‌తో పంత్ ఆరో స్థానంలో ఉన్నాడు. ఇక భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (851 రేటింగ్స్) నాలుగో ప్లేస్‌లో ఉండగా, ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ (889 రేటింగ్స్) అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా, టెస్టు బ్యాటర్లలో టాప్ 10లో జైస్వాల్, పంత్ ఇద్దరే ఉన్నారు. మరోవైపు ఇటీవల వెస్టిండీస్‌పై రెండు హాఫ్ సెంచరీలు సాధించిన ఆస్ట్రేలియా డాషింగ్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. మూడు స్థానాలు మెరుగుపర్చుకొని, 756 రేటింగ్స్‌తో హెడ్ ప్రస్తుతం 10వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు.బౌలింగ్ విభాగంలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా 907 రేటింగ్స్‌తో అగ్రస్థానంలోనే ఉన్నాడు. ఇటీవల ఇంగ్లాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో రాణించిన బుమ్రా అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. టాప్ 10లో టీమ్‌ఇండియా నుంచి బుమ్రా ఒక్కడే ఉండడం గమనార్హం. స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారి, 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.

టెస్టుల్లో టాప్ 5 బ్యాటర్లు

జో రూట్ (ఇంగ్లాండ్)- 889 రేటింగ్స్
హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్)- 874 రేటింగ్స్
కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్)- 867 రేటింగ్స్
యశస్వీ జైస్వాల్ (భారత్)- 851 రేటింగ్స్
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా)- 816 రేటింగ్స్

టాప్ 5 టెస్టు బౌలర్లు

జస్ప్రీత్ బుమ్రా (భారత్)- 907 రేటింగ్స్
కగిలో రబాడ (సౌతాఫ్రికా)- 859 రేటింగ్స్
పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా)- 846 రేటింగ్స్
జోష్ హేజిల్‌వుడ్ (ఆస్ట్రేలియా)- 817 రేటింగ్స్
నొమన్ అలీ (పాకిస్థాన్)- 806 రేటింగ్స్

### సెప్టెంబర్ 5న

## ఆసియాకప్ 2025 ప్రారంభం!

సియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు





తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు.భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ – పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉ ఒడకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!

టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్ షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహన్‌కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్‌కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు



తీర్పులో పేర్కొంది. అయితే షమీ–హసీన్ దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు సైతం ఆమె పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్‌కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా, మహ్మద్ షమీ– హసిన్ జహన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహన్‌కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.

## బుమ్రాకు ఎందుకు విశ్రాంతి ఇచ్చారు

### మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం





ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్ నుంచి టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి కల్పించడంపై మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. కీలకమైన ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడాల్సిందని అభిప్రాయపడ్డాడు. విశ్రాంతి తీసుకునే ఆప్షన్ జస్‌ప్రీత్ బుమ్రాకు ఇవ్వద్దన్నాడు. బుమ్రా విశ్రాంతిని కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయించాలని సూచించాడు. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించిన తర్వాత కూడా మళ్లీ రెస్ట్ ఎందుకు? అని ప్రశ్నించాడు.ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పించగా.. ఐపీఎల్ స్టార్ సాయి సుదర్శన్, పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌పై వేటు పడింది. వీరికి బదులు వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్ బరిలోకి దిగారు. వర్క్‌లోడ్ నేపథ్యంలో ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతానని బుమ్రా ముందే చెప్పాడు. దాంతోనే అతనికి రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి కల్పించారు. మూడో టెస్ట్ జరిగే లార్డ్స్ మైదానం పరిస్థితులు బుమ్రా బౌలింగ్‌కు అనుకూలంగా ఉ ఒటాయని, దాంతో అతనికి రెస్ట్ ఇచ్చామని టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ తెలిపాడు. అయితే టీమిండియా నిర్ణయాన్ని రవి శాస్త్రి తప్పుబట్టాడు. సాయి సుదర్శన్‌ను తప్పించడంతో పాటు కుల్దీప్ యాదవ్ ఆడించకపోవడంపై కూడా అసహనం వ్యక్తం చేశాడు. 'టీమిండియాకు ఇది చాలా కీలకమైన మ్యాచ్. తొలి టెస్ట్ అనంతరం వారం రోజుల విశ్రాంతి లభించింది. రెస్ట్ తీసుకునే నిర్ణయాన్ని బుమ్రా చేతుల్లోంచి తీసుకోవాలి. తుది జట్టులో ఎవరు ఉండాలనేది కెప్టెన్, కోచ్ నిర్ణయించాలి. ఈ సిరీస్ పరంగా ఇది చాలా ముఖ్యమైన మ్యాచ్. ఈ మ్యాచ్‌లో బుమ్రా బరిలోకి దిగాల్సింది. లార్డ్స్ మ్యాచ్ కంటే ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడటం టీమిండియాకు కీలకం. తొలి టెస్ట్ ఓటమి తర్వాత టీమిండియా ఎదురుదాడికి దిగాల్సింది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను 1–1తో సమం చేయాలి. ఆ తర్వాత బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాల్సింది.ఇటీవల రికార్డ్ పరంగా కూడా ఈ మ్యాచ్ టీమిండియాకు చాలా కీలకం. ఎందుకంటే న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌లు ఓడిన టీమిండియా.. ఆస్ట్రేలియా చేతిలోనూ మూడు టెస్ట్‌ల్లో ఓటమిపాలైంది. ఇక్కడ తొలి మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో గెలుపు బాట పట్టాల్సిన అవసరం ఉ ంది. కానీ టీమిండియా మాత్రం తమ వరల్డ్ బెస్ట్ పేసర్‌ను విశ్రాంతి పేరిట బయట కూర్చోబెట్టింది. ఈ నిర్ణయం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. సాయి సుదర్శన్ తప్పించడం కూడా షాక్‌కు గురిచేసింది. తొలి టెస్ట్‌లో అతను బాగానే ఆడాడు. పాపం సాయి సుదర్శనతో పాటు కుల్దీప్ యాదవ్ చోటు కోసం వేచి చూడాల్సిందే.' అని రవి శాస్త్రి పేర్కొన్నాడు.

## భారత ఫుట్‌బాల్ కోచ్‌పై వేటు!

భారత ఫుట్‌బాల్ టీమ్ వరుస పరాజయాల నేపథ్యంలో హెడ్ కోచ్ మనోలో మార్క్వెజ్ తన పదవికి రాజీనామా చేశాడు. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఏఐఎఫ్ఎఫ్) అంగీకరంతోనే మార్క్వెజ్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. ఏఎఫ్‌సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్ మ్యాచ్‌లో భారత్ 0–1 తేడాతో హాంకాంగ్ చేతిలో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయం ఎదురైన కొద్ది రోజులకే మార్క్వెజ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోవడం గమనార్హం. గతేడాది జూన్‌లో ఫుట్‌బాల్ కోచ్‌గా మార్క్వెజ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఒప్పందం ప్రకారం అతనికి ఇంకా ఏడాది సమయం ఉ న్నా.. వరుస పరాజయాల నేపథ్యంలో తప్పుకున్నాడు. అతని అభ్యర్ధనను భారత ఫుట్‌బాల్ సమాఖ్య అంగీకరించింది. ఈ విషయాన్ని ఏఐఎఫ్ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ సత్యనారయణ ధృవీకరించారు. 'కోచింగ్ బాధ్యతల నుంచి తప్పుకుంటానని మార్క్వెజ్ చేసిన అభ్యర్థనను ఏఐఎఫ్ఎఫ్ అంగీకరించింది. ఎలాంటి ఆర్థికరమైన చిక్కులు తలెత్తకుండా పరస్పర అంగీకారంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే భారత ఫుట్‌బాల్ కోచ్ పదవి కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తాం.'అని





సత్యనారయణ పీటీఐకి తెలిపారు.ఏఎఫ్‌సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఓటమి తర్వాత మార్క్వెజ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. 'ఈ ఓటమి తీవ్రంగా బాధించింది. ఈ ఓటమితో డ్రెస్సింగ్ రూమ్ స్మశానంలా మారింది. అయితే ఈ టోర్నీకి అర్హత సాధించే అవకాశాలు ఇంకా భారత జట్టుకు ఉన్నాయి. మా ఆటగాళ్ల ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసింది. నాకు చాలా కోపం వస్తుంది. నాకు మాటలు రావడం లేదు.'అని మార్క్వెజ్ ఆవేదన వ్యక్తం చేశాడు. మార్క్వెజ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్.. 8 మ్యాచ్‌ల్లో ఒకే ఒక్కటి గెలిచింది.

ప్రస్తుతం భారత ఫుట్‌బాల్ టీమ్ గడ్డు కాలం ఎదుర్కొంటుంది. గతేడాదిగా జట్టు ప్రదర్శన అధ్వాన్నంగా మారింది. గతేడాది ఖతర్ వేదికగా జరిగిన ఏఫ్‌సీ ఆసియా కప్ 2024లో గ్రూప్ స్టేజ్ నుంచే భారత్ నిష్క్రమించింది. ఈ టోర్నీలో ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. 2023లో ఫిఫా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 99వ స్థానంలో ఉన్న భారత్.. పేలవ ప్రదర్శనతో ప్రస్తుతం 127వ స్థానానికి పడిపోయింది. మాజీ హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్ ఆధ్వర్యంలో 2023 నవంబర్‌లో కువైట్‌పై విజయం సాధించిన తర్వాత భారత ఫుట్‌బాల్ టీమ్ మళ్లీ విజయం సాధించలేదు. భారత దిగ్గజ ఫుట్‌బాల్ ప్లేయర్ సునీల్ ఛెత్రి రిటైర్మెంట్ వెనక్కి తీసుకొని తిరిగి జట్టులోకి వచ్చినప్పటికీ, అది జట్టు అదృష్టాన్ని మార్చలేకపోయింది.

# సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2గా నిహారిక కొణిదెల మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2 గా నిహారిక కొణిదెల నిర్మిస్తున్న చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించనున్నారు. ఈ చిత్రానికి కథను మానస శర్మ అందించగా.. స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను మానస శర్మ, మహేష్ ఉప్పాల అందించారు. ఈ మూవీకి మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాల్ని బుధవారం నాడు అన్నపూర్ణ స్టూడియోస్ గ్లాస్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, కళ్యాణ్ శంకర్, మల్లిది వశిష్ట వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఇక ముహూర్తపు సన్నివేశానికి నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా.. వశిష్ట కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ జూలై 15 నుంచి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో జరగనుంది.

ఫ్యాంటసీ, కామెడీ జోనర్ తెరకెక్కనున్న ఈ మూవీకి అనుదీప్ దేవ్ సంగీతాన్ని అందిస్తుండగా.. అన్వర్ అలీ ఎడిటర్‌గా పని చేయనున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫర్‌గా, పుల్లా విష్ణు వర్ధన్ ప్రొడక్షన్ డిజైనర్ గా, యాక్షన్ కొరియోగ్రఫీగా విజయ్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు.

# కొత్త తరహా స్క్రీన్ ప్లే, మేకింగ్ తో ప్రేక్షకులకు బెస్ట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే మూవీ "తమ్ముడు" - నిర్మాత దిల్ రాజు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు ప్రొడ్యూసర్ దిల్ రాజు.

– శ్రీరామ్ వేణు మా సంస్థలో ఆర్య నుంచి వర్క్ చేస్తున్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్ గా, అసోసియేట్ డైరెక్టర్ గా, స్క్రిప్ట్ రైటర్ గా మాతోనే ట్రావెల్ చేస్తున్నాడు. శ్రీరామ్ వేణు మా దగ్గరనే ఉన్నాడంటే అందుకు మా మధ్య ఉన్న రిలేషన్, వేవ్ లెంగ్త్ కారణం. ఇండస్ట్రీలో డబ్బుతోనే పనులు జరుగుతుంటాయి. నాది భిన్నమైన పద్ధతి. నేను వేవ్ లెంగ్త్ కలిసిన వాళ్లతోనే జర్నీ చేస్తుంటాను. అనిల్ రావిపూడి, శ్రీకాంత్ అడ్డాల, హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి, దశరథ్..ఇలా డైరెక్టర్స్ మా సంస్థలో వర్క్ చేసి హిట్ చిత్రాలు ఇచ్చారు. శ్రీరామ్ వేణు మా సంస్థలోనే ట్రావెల్ అవుతున్నాడంటే అతనికి భారీగా డబ్బు ఇవ్వడం వల్ల కాదు. మాతో ఆయనకు ఒక కంఫర్ట్ ఉంటుంది. అనిల్ రావిపూడితో నాకొక బాండింగ్ ఉంది. ఆ బాండింగ్ లో ఒక కంఫర్ట్ ఉంటుంది. ఈ డైరెక్టర్స్ టాలెంట్ నాకు తెలుసు. కాబట్టి కథ టైమ్ లో, ఎడిటింగ్ టేబుల్ దగ్గర నాకు అనిపించినవి అడుగుతా. నేను క్వశ్చన్ అడిగితే ఎందుకు అడిగాడు అని ఆలోచిస్తారు. అంతే గానీ వారి పనిలో ఇంటర్ ఫియర్ కాను.

– "తమ్ముడు" మూవీ మొదటి 20 నిమిషాల తర్వాత మిగిలిన కథంతా ఒక్కరోజులో జరుగుతుంది. ఐదారు యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. వాటిలో రెండు యాక్షన్ ఎపిసోడ్స్ వైలెంట్ గా ఉన్నాయని ఎ సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ వాళ్లు చెప్పారు. ఆ రెండు ఎపిసోడ్స్ తీసేస్తే యు బై ఎ ఇస్తామని చెప్పారు. ఈ సినిమాను థియేటర్ ఎక్స్‌పీరియన్స్ కోసమే చేశాం కాబట్టి ఆ ఫైట్ సీక్వెన్సులు తీసేయకుండా ఎ సర్టిఫికెట్ కు అంగీకరించాం. ఇది సంక్రాంతికి వస్తున్నాం లాంటి ఎంటర్ టైనర్ అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ రండి అని చెబుతాం. తమ్ముడు మూవీ యాక్షన్ ఓరియెంటెడ్ కంటెంట్ ఉన్న మూవీ. థియేటర్స్ కు వచ్చిన వాళ్లనైనా సంతృప్తి పరచాలి కదా అని ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఈ చిత్రాన్ని 150 రోజులు చిత్రీకరించారు. 80 పర్సెంట్ మూవీ అడవిలో ఉంటుంది. విజువల్స్, సౌండింగ్ హై క్వాలిటీతో ఉంటూ థియేటర్ లో ఎంజాయ్ చేసేలా రూపొందించారు దర్శకుడు శ్రీరామ్ వేణు.


– పైరసీ అరికట్టేందుకు ఇండస్ట్రీ నుంచి గట్టి చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సపోర్ట్ చేస్తోంది. థియేటర్స్ లో కూర్చుని సినిమా రికార్డ్ చేస్తున్న నలుగురిని ఈ మధ్య పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలా రికార్డ్ చేసిన సినిమాలను చిన్న సినిమాకు 400 డాలర్స్, పెద్ద సినిమాకు వెయ్యి డాలర్స్ చొప్పున అమ్ముతున్నారు. వాళ్లకు అదే పెద్ద అమౌంట్ కానీ, నిర్మాతలు కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. పైరసీని అరికట్టే చర్యలు క్రమంగా కట్టుదిట్టం అవుతాయని ఆశిస్తున్నాం. "తమ్ముడు" సినిమాకు ప్రీమియర్స్ వేసే విషయం ఆలోచిస్తున్నాం. ఎందుకంటే ప్రీమియర్స్ కోసం ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకోవాలి. నేను ఎఫ్ డీసీ ఛైర్మన్ గా ఒక హోదాలో ఉన్నాను కాబట్టి అన్నీ చూసుకుని చేయాలి. తమ్ముడు మూవీని నెట్ ఫ్లిక్స్ వాళ్లు చూసి నచ్చి తీసుకున్నారు.

– పైరసీ అయినా, ఈ నెగిటివ్ ప్రచారాన్ని అయినా క్రమంగా ఒక్కో స్టెప్ తో ఎదుర్కొంటూ వెళ్లాల్సిందే. ఎవరైనా రివ్యూస్ రాసేప్పుడు నిర్మాత గురించి ఒక్క నిమిషం ఆలోచించాలి. హీరో, డైరెక్టర్ కు కూడా ఎఫెక్ట్ అయినా, ఎక్కువ నష్టం జరిగేది ప్రొడ్యూసర్ కే. నేను వీటిపైన గట్టిగా మాట్లాడితే దిల్ రాజుకు ఆటిట్యూడ్ వచ్చింది అంటారు. నితిన్ రీసెంట్ ఇంటర్వ్యూలో తన గుడ్ బ్యాడ్ ఏంటో చెప్పండి అని అడిగితే నేను అల్లు అర్జున్ కంటే నువ్వు ముందు కెరీర్ స్టార్ట్ చేశావ్, ఆయన రేంజ్ కు వెళ్లలేకపోయావ్ అని ఒక వెల్ విషర్ గా చెప్పాను. మా మధ్య ఉన్న రిలేషన్ తోనే అలా చెప్పాను. దాన్ని నెగిటివ్ గా చూడొద్దు.

– "తమ్ముడు" మూవీకి అజనీష్ మంచి సౌండింగ్ డిజైన్ చేశాడు. మనమంతా కొత్త సినిమా కావాలనుకుంటాం. శ్రీరామ్ కూడా కొత్తగా ప్రయత్నిస్తా అన్నాడు. మేము ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చి చేయించాం. శుక్రవారం మార్నింగ్ షో చూసిన మీ అందరికీ మా సినిమా నచ్చితే సూపర్ హిట్ దక్కినట్లే. కథగా చూస్తే ఇది సింపుల్ స్టోరీ. అక్కా తమ్ముడి మధ్య ఓ సమస్య రావడం, ఆ సమస్యను సాల్వ్ చేసుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేశారు అనేది మూవీలో చూస్తారు. ఈ కథను స్క్రీన్ ప్లే పరంగా కొత్తగా చూపిస్తూ, యాక్షన్ సీక్వెన్స్ తో వెళ్తూ ఆసక్తికరంగా దర్శకుడు తెరకెక్కించారు.

– నిర్మాతగా సినిమాను బాగా రెడీ చేసి ప్రాపర్ గా రిలీజ్ చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. వారికి నచ్చితే సూపర్ హిట్ అవుతుంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు డైరెక్టర్ అనిల్ బాగా ప్లాన్ చేసి ప్రేక్షకులకు మూవీ రీచ్ అయ్యేలా చేశాడు. ఆ సినిమా మేము అనుకున్నదానికంటే ఎక్కువ సక్సెస్ అయ్యింది. తమ్ముడు రిజల్ట్ మీద కాన్ఫిడెంట్ గా ఉన్నాం, అయితే ఎంత రేంజ్ హిట్ అవుతుంది అనేది మాత్రం రిలీజ్ రోజునే తెలుస్తుంది. ఫలానా ఓటీటీ సినిమాను తీసుకుంది అని ముందే ప్రకటించడం ఆపేస్తే మంచిది. ఓటీటీలు కూడా ఈ విషయంలో సపోర్ట్ చేస్తున్నాయి. తమ్ముడు మూవీ కంటెంట్ కు వస్తున్న వ్యూస్ విషయంలో జెన్యూన్ గా ఉంటున్నాం.

– ప్రతిభ గల కొత్త వాళ్లకు అన్ని విభాగాల్లో అవకాశాలు ఇవ్వాలనే దిల్ రాజు డ్రీమ్స్ స్టార్ట్ చేశాం. మొదటి రోజునే మాకు 12 వేల అప్లికేషన్స్ వచ్చాయి. అందులో స్క్రూటినీ చేసి 1400 అప్లికేషన్స్ తీసుకున్నాం. ప్రొడ్యూసర్ గా 81 అప్లికేషన్స్ వస్తే వాటిలో వాళ్ల కంపెనీ హిస్టరీ ఏంటి అని డీటెయిల్స్ చూసి 7 అప్లికేషన్స్ తీసుకున్నాం. ఇందులో రెండు మోడల్స్ చేస్తున్నాం. ఒకటి కథ బాగుంటే మేమే ఫండింగ్ చేసి వాళ్లతో మూవీ చేయిస్తాం. రెండోది వాళ్లే సినిమా చేసుకుని మా ప్రెజెన్స్, మా గైడెన్స్ లో రిలీజ్ చేస్తాం. ఈ క్రమంలో కొత్త నిర్మాతలు కూడా ఇండస్ట్రీకి వస్తారని ఆశిస్తున్నాం.



– ఎఫ్ డీసీ నుంచి గద్దర్ అవార్డ్స్ చేశాం. నెక్ట్స్ ప్రస్తుతం మన రాష్ట్రంలో ఆగిపోయిన చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించాలని అనుకుంటున్నాం. ఆన్ లైన్ టికెటింగ్, రన్ ట్రాక్ తీసుకొచ్చే ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం మా సంస్థలో రౌడీ జనార్ధన, ఎల్లమ్మ, దేత్తడి ప్రొడక్షన్ లో ఉన్నాయి. మరో ప్రాజెక్ట్ కూడా ఉంది. ఈ ఏడాది చేస్తున్న నాలుగు సినిమాలు వచ్చే ఏడాది రిలీజ్ కు తీసుకొస్తాం. వచ్చే ఏడాదిలో చేయాల్సిన ఐదారు మూవీస్ స్క్రిప్ట్ నెరేషన్ స్టేజ్ లో ఉన్నాయి. అవి 2026లో స్టార్ట్ అవుతాయి. ఇవన్నీ ఎస్వీసీ, దిల్ రాజు ప్రొడక్షన్స్ లో రాబోతున్న కొత్త మూవీస్. నెక్ట్స్ ఇయర్ వచ్చే సినిమాల్లో అనిల్ రావిపూడి డైరెక్షన్ లో ఒకటి, మార్కో మూవీ డైరెక్టర్ హనీఫ్ తో ఒక సినిమా ఉంటాయి. అలాగే ఇద్దరు కొత్త దర్శకులతో సినిమాలు లాక్ చేశాం. యానిమల్ తో ఒక సినిమా ఉంటుంది. అందులో నటించే స్టార్ హీరో కోసం చూస్తున్నాం. ఇవి కాకుండా దిల్ రాజు డ్రీమ్స్ లో రెండు మూడు చిత్రాలు లైనప్ లో ఉన్నాయి. ఎలాంటి కంటెంట్ తో సినిమాలు తీస్తే ఆడియెన్స్ థియేటర్స్ కు వస్తారు అనేది డిస్కస్ చేస్తున్నాం.

## కడుపుబ్బా నవ్వించే "షోటైం" జులై 4న గ్రాండ్ రిలీజ్

అనిల్ సుంకర ప్రౌడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించారు.

షో టైమ్ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది అనే ప్రశ్నకు నవీన్ చంద్ర సమాధానం చెప్పారు. డైరెక్టర్ మదన్ స్టోరీ చెప్పినప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఒక ఫ్యామిలీలో తక్కువ క్యారెక్టర్ల నడుమ సాగే ఈ కథలో ఎన్నో మలుపులు ఉన్నాయి. ప్రతీ అంశం ప్రేక్షకుడిని రంజింప చేస్తుంది అన్నారు.

పోలీసు ఆఫీసర్ కామెడీనా? స్ట్రిక్ట్ ఆఫీసర్ అంటే క్యారెక్టర్ యాక్టర్ రాజా రవింద్ర మాట్లాడు.. ఇందులో చాలా మంచి పోలీసు క్యారెక్టర్ చేశాను అన్నారు. అయితే క్యారెక్టర్ చాలా సీరియస్ గా ఉన్నా.. ప్రేక్షకులకు మాత్రం మంచి ఎంటర్ టైన్‌మెంట్ ఇస్తుందన్నారు.



ఆఫీసర్ లుక్ కోసం తీసుకున్న జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ.. పెద్దగా కష్టపడ లేదు కానీ ఫిట్ నెస్ మేయింటైన్ చేసినట్లు చెప్పారు. ఇదే ప్రశ్నకు హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. రాజా రవింద్రది ఒక విచిత్రమైన పర్సనాలిటీ అని ఆయన పాత్రలో ఇట్టే పరకాయ ప్రవేశం చేస్తారు. అందరిలా మెథడ్ యాక్టింగ్ ఫాలో కాదు... అందరితో నవ్వుతూ.. నవ్విస్తూ.. సరదగా ఉంటాడు.. ఆయన షాట్ రెడీ అవగానే స్ట్రిక్ట్ గా మారిపోతాడు అని చెప్పారు.

ఇలాంటి జోనర్స్ మలయాళంలో ఎక్కువగా వస్తాయి.. తెలుగులో వర్కౌట్ అవుతాయా? అంటే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని డైరెక్టర్ మదన్ దక్షిణామూర్తి చెప్పారు.

దృశ్యం సినిమాలా అనిపించింది.. ఇది కూడా ఫ్యామిలీని కాపాడే కథే కదా అనే ప్రశ్నకు.. డైరెక్టర్ సమాధానం చెబుతూ.. అంత పెద్ద సినిమాతో పోల్చడం సంతోషంగా ఉంది కానీ ఇది దృశ్యం సినిమాకు భిన్నంగా ఉంటుంది. ట్రైలర్ చూసి ఇదే సినిమా ఫిక్స్ అవకండి... సినిమా చాలా కొత్తగా, చాలా ఆసక్తిగా ఉంటుందన్నారు.

షో టైమ్ అని టైటిల్ పెట్టడానికి కారణం ఏంటి? అని మీడియా ప్రశ్నకు.. ఈ సినిమా చూసిన తరువాత ఈ టైటిల్ కరెక్ట్ అని ప్రేక్షకులే అంటారు. ఇది కచ్చితంగా షో టైమ్ అని చెప్పారు.

ఎక్కువగా థ్రిల్లర్ జోనర్లే ఎందుకు ఎంచుకుంటున్నారు అని నవీన్ చంద్రను ప్రశ్నించగా.. ఒకే రకమైన సినిమాలు చేయాలని ఎవరికి ఉండదు.. కానీ ఇది సీరియస్ ఇన్విస్టిగేషన్ సినిమా కాదు.. ఇందులో ప్రేక్షకులను ఆకర్షించే అనేక అంశాలు ఉన్నాయి అని చెప్పారు.

స్క్రిప్ట్స్ సెలెక్షన్స్ చాలా బాగుంటాయి కదా... ఏమైన జాగ్రత్తలు తీసుకుంటారా అంటే.. కచ్చితంగా మంచి స్క్రిప్ట్ ను ప్రేక్షకులకు అందించాలనే తపన ఉంటుంది అని హీరో నవీన్ చంద్ర చెప్పారు.

నరేష్ లాయర్ గా చేశారు, రాజా రవింద్ర పోలీసుగా చేశారు కదా.. వీరిద్దరి మధ్య కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి అంటే.. వీరిద్దరి కాంబినేషన్ చాలా బాగుంటుంది. థియేటర్లో వీరి కాంబినేషన్ వచ్చినప్పుడు నవ్వులే నవ్వులు.. ఇంకో రెండు రోజుల్లో ఆ మ్యాజిక్ చూస్తారు కదా అంటూ హీరో సమాధానమిచ్చారు.

విడుదలైన ట్రయిలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రేక్షకుడిని థియేటర్లో కట్టిపడేసి, అన్ని వర్గాల ప్రేక్షకులను రంజింపజేసే అద్భుతమైన థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీ ఉందని తెలుస్తుంది. షో టైం మూవీ జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న సందర్భంగా మూవీ కచ్చితంగా ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేస్తోంది.

## సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ముఖ్య అతిథిగా "సోలో బాయ్" చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హ జులై 4వ తేదీన విడుదల

ఘనంగా "సోలో బాయ్" ప్రీ రిలీజ్ ఈవెంట్ – ముఖ్యఅతిథిగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శ్రీమతి వినాద్రి, బేబీ నేహా శ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్లుగా నటిస్తూ అనిత చౌదరి, పోసాని కృష్ణ మురళి, అరుణ్ కుమార్, భద్రం, షఫీ, ఆర్కే మామ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. త్రిలోక్ సిద్దు ఈ చిత్రానికి సినిమా టోగ్రాఫర్ గా పని చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. జుడా సంధ్య ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. జూలై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వివి వినాయక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రఘు కుంచే, కేఎల్ దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ తదితరులు హాజరై సోలో బాయ్ చిత్ర రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేశారు.

ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ చిత్ర నిర్మాత సతీష్ ఒక దర్శకునిగా ఇండస్ట్రీకి వచ్చి బట్టల రామస్వామి బయోపిక్ ద్వారా నిర్మాతగా మారారు. చాలా సాధారణ స్థాయి నుండి ఈరోజు



నిర్మాతగా మారడానికి ఎంతో కష్టపడి సతీష్ ఇక్కడ వరకు వచ్చారు. ఈ చిత్రంలో నటించిన గౌతమ్ కృష్ణకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. ఈ సినిమా మంచి విజయం సాధించి సతీష్ ప్రయాణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

రఘు కుంచే మాట్లాడుతూ... "చిత్ర ఈవెంట్ కు వచ్చిన అందరికీ నమస్కారం. నిర్మాత సతీష్ నాకు ఎంతోకాలంగా పరిచయం ఉన్నారు. దర్శకుడు కావాలని వచ్చి నిర్మాత అయ్యారు. ఆయన ఓటిటి ద్వారా విడుదల చేసిన బట్టల రామస్వామి బయోపిక్ ఎంతో మంచి విజయాన్ని సాధించింది. ఆ తర్వాత ఆర్పి పట్నాయక్ గారితో కలిసి చేసిన కాఫీ విత్ ఎ కిల్లర్ ఎంతో పాపులర్ అయింది. ఇప్పుడు సోలో బాయ్ ద్వారా వెండిస్తల పైకి రానున్నారు. ఈ సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమాలు అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

కె ఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ... "నాకు ఈరోజే సతీష్ దర్శకుడు కావాలని వచ్చి నిర్మాత వేయాలని తెలిసింది. ఇ టువ ంటిది వినడం ఇదే మొద టిసారి. ప్యాషన్ తో వచ్చి సినిమాలు చేసే అతి తక్కువ మందిలో సతీష్ ఒకరు. అది అతని సినిమాలు చూస్తేనే అర్థమవుతుంది. డైరెక్టర్ కావాలనుకున్న అతని కోరిక నెరవేరాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. ప్రేక్షకులు అంతా పైరసీని అరికడుతూ వెండి ధరపై ఈ సినిమాను చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... "సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ సతీష్ గతంలో కూడా సినిమా చేశారు. అప్పుడు ఆర్ పి పట్నాయక్ గారు అతనికి అండగా నిలిచారు. ఇప్పుడు సోలో బాయ్ ద్వారా మరోసారి మన ముందుకు మరొక మంచి సినిమా తీసుకువస్తున్నారు. గౌతమ్ కృష్ణ డాక్టర్ కావలసిన వాడు యాక్టర్ అయ్యాడు. ఎంతో ప్యాషన్ తో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాడు. వారి కుటుంబంలో చాలా మంది డాక్టర్లు ఉన్నారు. ఇప్పుడు సోలో బాయ్ చిత్రం ద్వారా వెండితెరపై కనిపించనున్నారు. గతంలో నారా రోహిత్ సోలో చిత్రం ఎంత విజయం సాధించిందో ఇప్పుడు సోలో బాయ్ చిత్రం కూడా అంతే విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సతీష్ ఇంకా మంచి నిర్మాణ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

లిరిసిస్ట్ పూర్ణచారి మాట్లాడుతూ... "సోలో బాయ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ పేరుపేరునా నా నమస్కారం. బిగ్ బాస్ తర్వాత గౌతమ్ కృష్ణ వెండితెర పైకి రావడానికి ఎన్నో ఇబ్బందులు పట్టాడు. లాక్డౌన్ సమయంలో బట్టల రామకృష్ణ బయోపిక్ ద్వారా ప్రేక్షకులు ముందుకు నిర్మాతగా వచ్చిన సతీష్ గారు ఇప్పుడు సోలో బాయ్ చిత్రాన్ని వెండి తెర పైకి తీసుకొస్తున్నారు. ఈ సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలి. ముందు ముందు మీరు ఎంతో ఉన్నత స్థాయికి వెళ్ళాలని, నేను మీతో పని చేయాలని కోరుకుంటున్నాను. చిత్రానికి చూడా సంధ్య గారు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. హీరోయిన్లు ఇద్దరు తలపై చాలా బాగున్నారు. జులై 4వ తేదీన సోలో బాయ్ చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

ఆట సందీప్ మాట్లాడుతూ... "గౌతమ్ కృష్ణ నాకు బిగ్ బాస్ ద్వారా బాగా పరిచయం. అప్పటినుండే నా సినిమాలో మీరు చేయాలి అని గౌతమ్ నాతో ఉంటూ ఉండేవారు. అలాగే సోలో బాయ్ అనగానే నాకు ముందుగా గుర్తొచ్చేది నిర్మాత సతీష్ గారు. చిన్న సినిమా అనుకుంటున్నాము కానీ ఈ సినిమా వెనుక ఎన్నో పెద్ద సంస్థలు ఉన్నాయి. భవిష్యత్తులో మీరు ఎంతో పెద్ద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. గౌతమ్ ఎంతో కమిట్మెంట్ ఉన్న వ్యక్తి. సినిమా ట్రైలర్ చూస్తుంటే ఒక ఫ్రెష్ ఫీల్ అయితే వస్తుంది. జులై 4వ తేదీన ఈ చిత్రాన్ని అందరూ విజయం సాధించేలా చేయాలని కోరుకుంటున్నాను. మురళి నాయక్ కుటుంబానిక అ భిన ందిస్తున్నాను యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్" అన్నారు.

అనిత చౌదరి మాట్లాడుతూ... "మీడియా వారికి, ఈవెంట్ కు వచ్చిన వారికి అందరికీ నమస్కారం. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్ హౌస్ ద్వారా చేసిన ఈ సోలో బాయ్ చిత్రం ద్వారా పరిచయమైన అందరికీ ఆల్ ద బెస్ట్. సినిమాలో నటించిన వారికి, అలాగే టెక్నీషియల్ అందరికీ ఆల్ ద బెస్ట్. సినిమాలోని పాటలు ఇంకా సంగీతం చాలా బాగున్నాయి. నిర్మాత సతీష్ గారితో ఈ చిత్ర ప్రయాణం చాలా మంచిగా అనిపించింది. సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా థాంక్స్. ఈ సినిమా కోసం నేను ఎంతగానో ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాను మంచి హిట్ చేస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

హీరోయిన్ శ్వేత అవస్తి మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. నాకు చిత్రంలో అవకాశం ఇచ్చిన నిర్మాతకు, దర్శకునికి అలాగే చిత్ర బృందం అందరికీ నా థాంక్స్. మీ అందరితో పని చేయడం అనేది నాకు చాలా బాగా అనిపించింది. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. జులై 4వ తేదీన మా సినిమాను అందరు చూడాల్సిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

హీరోయిన్ రమ్య పసుపులేటి మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. సినిమాలో నాకు అవకాశం ఇచ్చినందుకు చిత్ర బంధం అందరికీ థాంక్స్. సినిమా అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను. సినిమాలో గౌతం కృష్ణ పర్ఫామెన్స్ ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. నాకు మీరు ఎంతో కాలంగా తెలుసు. జూలై 4వ తేదీన ప్రేక్షకులు మా సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

దర్శకుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ... "సోలో బాయ్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం. మా చిత్రం జూలై 4వ తేదీన ప్రేక్షకులు ముందుకు వస్తుంది. అందరూ తప్పకుండా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో అన్ని రకాల జోనర్లు కనిపిస్తూ ప్రతి మధ్యతరగతి కుటుంబానికి కనెక్ట్ అవుతుంది. గౌతమ్ కృష్ణ ఎంతో అద్భుతంగా నటించారు. అలాగే ఇద్దరు హీరోయిన్లు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. అదేవిధంగా చిత్రంలో నటించిన ప్రతి నటీనటులు తమ పాత్రలకు పూర్తిగా న్యాయం చేశారు. సినిమాలో పాటలు సంగీతం చాలా బాగా వచ్చాయి. సినిమా కోసం టెక్నికల్ గా పనిచేసిన ప్రతి ఒక్కరికి నా ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే నా డైరెక్షన్ టీమ్ అందరికీ నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా తర్వాత గౌతమ్ కృష్ణకు ఎన్నో పెద్ద సినిమాలు వస్తాయి. నాకు ఈ సినిమా దర్శకత్వం చేసేందుకు అవకాశం ఇచ్చిన సెవెన్ హిల్స్ సతీష్ గారు ప్యాషన్ తో వచ్చి ఎంతో కష్టపడి చిత్ర నిర్మాణానికి సహాయపడుతూ ఉండే మనిషి. ప్రతి విషయంలోనూ ఎంతో సపోర్టుగా నిలిచారు. మంచి కంటెంట్ తో విజయం సాధించిపోతున్నామని మాకు ఎంతో కాన్ఫిడెంట్ గా ఉంది. మా నిర్మాత ఈ చిత్రం ద్వారా గొప్ప స్థాయికి వెళ్ళాలని కోరుకుంటున్నాను. పరిశ్రమకు ఇంకెంతమంది దిని పరిశీలించాలని అనుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ... "ఆ దేవుడికి, నా తల్లిదండ్రులకు, నా కుటుంబానికి, చిత్ర పరిశ్రమకు, మీడియా వారికి అందరికీ కృతజ్ఞతలు. నాకు చాలా ఎమోషనల్ గా ఉంది. చాలా చిన్నగా మొదలై ఇప్పుడు పెద్ద స్థాయిలో విడుదల కాబోతున్న సినిమా సోలో బాయ్. గౌతమ్ కృష్ణ నాకు తమ్ముడి లాంటివాడు. గౌతమ్ ఈ సినిమా కోసం ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేనిది. ఈ సినిమా కోసం ప్రతి విషయంలోనూ నాకు ఎంతో సపోర్టుగా నిలిచాడు. ఈ సినిమా గౌతం సినీ కెరియర్లో ఒక మంచి మైల్ స్టోన్ కావాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ సోలో బాయ్ చిత్రం ప్రేక్షకులందరిదీ. నేను సినిమాకు చాలా కరెక్ట్ అయ్యాను. జూలై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు సోలో బాయ్ రాబోతుంది. చిత్ర టెక్నికల్ టీమ్ అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. సినిమాలో నటించిన ఇతర నటినటులు అంతా చాలా బాగా చేశారు. మీడియా వారు ఈ చిత్రానికి బాగా సపోర్ట్ చేసి ముందుకు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నేను బిగ్ బాస్ కు వెళ్లక ముందు ఈ సినిమా మొదలైంది. నాకు ఇటువంటి ఫేమ్ లేని సమయంలో నన్ను నమ్మి సతీష్ గారు ఈ సినిమా మొదలుపెట్టారు. దానికి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మధ్యతరగతి కుటుంబంలో ఉండే ఎన్నో విషయాలు ఈ సినిమాలో ఉండబోతున్నాయి. దర్శకుడు నవీన్ కుమార్ గారు ఎంతో కమిట్మెంట్తో ఉండే వ్యక్తి. చాలా తక్కువ బడ్జెట్లో ఈ సినిమాను ఎంతో మంచి అవుట్ పుట్ తో తీసుకొచ్చాము. ఈ సినిమాలో నటించిన ప్రతి నటీనటులకు పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చిన్న బడ్జెట్ సినిమా అయినప్పటికీ ఎంతో సీనియర్ నటినటులు మాతో నటించినందుకు మేము అదృష్టంగా భావిస్తున్నాము. టెక్నికల్ టీం అంతా ఈ సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేశారు. వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మా సినిమాకు సపోర్టుగా వచ్చిన ప్రతి అతిధికి నా ధన్యవాదాలు. చిత్ర పరిశ్రమలో ఎటువంటి పరిచయాలు లేకుండా కేవలం బిగ్ బాస్ నుండి బయటకు వచ్చి ఇలా ఒక సినిమాలో హీరోలా నిలబడటం అనేది చాలా పెద్ద విషయం. నేను దానిని ఒక సక్సెస్ లా చూస్తున్నాను. నన్ను ప్రశ్నించే వారికి ఇదేనా సమాధానం. ఈ సినిమా ఎంతో అద్భుతంగా ఉంటుంది. అలాగే మురళి నాయక గారి కుటుంబానికి మేము అండగా నిలిచి ఆర్థిక సాయం చేసిన విషయం అందరికీ తెలిసిందే. కానీ కొంతమంది సోషల్ మీడియాలో ఆ కుటుంబానికి ఇప్పటికే ఎంతోమంది సహాయం చేశారు, ఇంకా మీరు ఎందుకు ఇస్తున్నారు అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756